విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 29 ఆగస్టు 2025 8 పేజీలు

బషీర్ బాగ్ అమరవీరుల సాక్షిగా
కరెంటు ఉద్యమం కొనసాగింపు

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల

విశాలాంధ్ర-నరసరావుపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000ఆగస్టు 28న జరిగిన కరెంటు ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల సాక్షిగా రాష్ట్రంలో కరెంటు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ, సీపీఎం, వామపక్షాల రాష్ట్ర పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బషీర్బాగ్ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ రాష్ట్రంలో కరెంటు ఉద్యమాలకు ప్రతిన బూనాలని ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పల్నాడు జిల్లా నరసరావుపేటలోని గాంధీ పార్క్ వద్ద అమరవీరులకు వామపక్షాల సంస్మరణ నిర్వహించారు. ఈ సభకు సీపీఎం నాయకురాలు శివకుమారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ బషీర్బాగ్ చౌరస్తాలో 25 సంవత్సరాల క్రితం కరెంటు ఉద్యమంలో సీపీఐ సీపీఎం, కాంగ్రెస్, వామపక్షాలు నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి, కే నారాయణ కొరటాల సత్యనారాయణ వామపక్షాల నాయకులు కార్యకర్తలు వేలాది మంది పాల్గొన్నారు. ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం పోలీసులతో ఆ ర్యాలీపై విరుచుకుపడి లాఠీ చార్జి పోలీసు కాల్పులు చేసిన సందర్భంగా బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్

మిగతా 2 లో

అమరవీరుల పోరు బాటలో
పయనించడమే వారికిచ్చే ఘన నివాళి

వామపక్ష నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యుత్ అమరవీరుల పోరాట బాటను కొనసాగించటమే వారికిచ్చే నిజమైన నివాళి అని వామపక్ష నాయకులు ఉద్ఘాటించారు. గుంటూరు లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు నివాళి కార్యక్రమం గురువారం జరిగింది. 2000 ఆగస్టు 28న విద్యుత్ పోరాటంలో ప్రభుత్వ పోలీసు ధమనకాండలో మరణించిన విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి ఫొటోలకు పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల స్ఫూర్తితో ప్రజలపై పడుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా వంద రోజులు పాటు వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో మహోద్యమం జరిగిందని, ప్రభుత్వం ఎంతటి దమనకాండకు పూనుకున్నా ప్రజలు వెనక్కి తగ్గలేదని, ఆ ప్రభావం వల్లే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ భారాలు వేసేందుకు వెనకాడాయని తెలిపారు. 20 సంవత్సరాల తర్వాత కేంద్ర బీజేపీ ప్రభుత్వ ఒత్తిడితో గత వైసీపీ, ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వాలు విద్యుత్ భారాలను ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యాయని విమర్శించారు. సర్దుబాటు ఇంధనపు చార్జీల పేరుతో వాడిన కరెంటు బిల్లు కంటే అదనపు చార్జీల బిల్లు ఎక్కువగా ఉండటంతో ప్రజలు బెంబేలు

మిగతా 2 లో

కృష్ణాజలాల పైపులైన్ల పనుల్లో
తీవ్ర జాప్యం

- ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం
- కిడ్నీ బాధితుల ప్రాణాలు కాపాడండి
- ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్రకు ఏడాది పూర్తి
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర- ఏ కొండూరు: రాష్ట్రంలో మరో ఉద్దానం కాకముందే జిల్లాలోని ఏ కొండూరు మండలం కిడ్నీ బాధితుల ప్రాణాలు కాపాడేందుకు శుద్ధి చేసిన కృష్ణా జలాలు అందించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్రతో ప్రభుత్వం దిగివచ్చి వాగ్దానం చేసి సంవత్సరం గడిచిన ఈనాటికి కృష్ణా జలాల సరఫరా పైపులైన్ పనులు వేగవంతంగా జరగడంలేదని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కుదప నుంచి ఏ కొండూరు వరకు వేస్తున్న పైపులైన్లు పనులు వేగవంతంగా పూర్తి చేసి కిడ్నీ బాధితుల సమస్యకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో కిడ్నీ మహమ్మారి సోకి బాధితులు చనిపోతుంటే. రాష్ట్ర ప్రభుత్వం చలనం లేకుండా మీనమేషాలు లెక్కిస్తుందని వ్యాధి తీవ్రత తొలినాళ్లలోనే మండలంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గత సంవత్సరం 2024 ఆగస్టు నెల 27, 28, 29 తేదీలలో ఏ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి

మిగతా 2 లో

విద్యుత్ భారాలను తగ్గించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: కరెంటు వినియోగదారులపై ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు అదనపులోడు పేరుతో అదనపు భారాల వసూలు నిలిపివేయాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక నవకళా సెంటర్లో బషీరాబాగ్ విద్యుత్ ఉద్యమ అమరుల జ్ఞాపకార్థం ప్రతిజ్ఞ దినోత్సవం జరిపారు. మచిలీపట్నం వామపక్షాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడం ద్వారా విద్యుత్ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు లాభం చేస్తూ అదే సమయంలో సామాన్యులపై అదనపు భారాలు వేస్తుందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన బషీర్బాగ్ కాల్పుల్లో మరణించిన ఉద్యమ పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పేద ప్రజల ను దోపిడికి గురి చేసే ప్రభుత్వ విధానాలను వామపక్షాలు ఐక్యమంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు పంపిణీ, నిర్వహణ వ్యవస్థలను ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు అప్పగించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల వల్ల వేలాది మంది ఉద్యోగులు రోడ్డున పడుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వలన ప్రస్తుతం

మిగతా 2 లో

సూపర్ సిక్స్ హిట్‌తో అందరి చూపు ఏపీ వైపే 3లో

యూరియా కొరతపై కేంద్రంతో పోరాడాలి 3లో

మరువలేని నాయకులు సురవరం 8లో

వరదలను ఎదుర్కొనేందుకు
అప్రమత్తంగా ఉన్నాం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జిల్లా యంత్రాంగం వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని, అధికారులందరినీ అప్రమత్తం చేశామని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లాలోని వరద పరిస్థితులపై మీడియా ప్రతినిదులతో మాట్లాడుతూ ప్రస్తుతం కృష్ణా నదిలో వరద ఉదృతి అధికంగా ఉందని, మద్యాహ్నం 12.20 గంటలకు ప్రకాశం బ్యారేజి నుండి కృష్ణానదిలోకి 3.97 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉండడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారన్నారు. ప్రస్తుతం 4.05 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం చేరుకుందని, తోట్లవల్లూరు మండలంలో వరద ప్రవాహం

మిగతా 2 లో

బషీర్ బాగ్ అమరవీరుల సాక్షిగా

(మొదటి పేజీ తరువాయి) కాల్పులకు అమరులైనారని అనేక వందల మంది గాయాల పాలయ్యారని మృతి చెందిన అమరవీరుల కు నివాళులర్పించి ఆ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో మరో కరెంటు ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు తాను అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచనని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రూ.15,500 కోట్ల రూపాయల కరెంటు చార్జీలు పెంచారని అనేక అక్రమాలతో కూడిన సోలార్ ఎనర్జీ, స్మార్ట్ మీటర్ ఒప్పందాలు చేసుకున్నారని అధికారుల్లోకి రాకముందు ఈ ఒప్పందాలను రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత,ఆ ఒప్పందాలను అమలు అమలు చేయటం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఆ ఫలితంగా రాష్ట్రంలోని ప్రజలపై కరెంటు భారాలు విపరీతంగా పడనున్నాయని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రభుత్వ సంస్థలకు స్మార్ట్ మీటర్లు బిగించిన ఫలితంగా రెండింతలు మూడింతలు రీడింగ్ పెరిగి అధిక కరెంటు చార్జీలు కట్టవలసి వస్తున్నదని చిన్నచిన్న పరిశ్రమల వారు లబోదిబో మంటున్నారని రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించిన ఫలితంగా రూ.500లు కరెంటు బిల్లు వచ్చేవారికి రూ.1500లు వస్తున్నదని గతంలో రూ.1000 లు బిల్లు వచ్చేవారికి మూడు వేల రూపాయలు బిల్లు వస్తుందని ప్రజలు అల్లాడిపోతున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో పెంచిన కరెంటు చార్జీలు 15 వేల కోట్ల రూపాయలు ఉపసంహరించుకోవాలని ట్రూ అప్ చార్జీల పేరుతో మరో రూ.12 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు మోపాలని ప్రయత్నించటం విరమించుకోవాలని స్మార్ట్ మీటర్లను ఎత్తివేయాలని, సోలార్ ఎనర్జీ ఒప్పందాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా సిపిఐ, సిపిఎం, యంసిపిఐయు, సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పిడిఎమ్ పార్టీల నాయకులు, రామాంజనేయులు నాయక్, రెడ్ బాష, తోట ఆంజనేయులు, వై వెంకటేశ్వరరావు తదితరు పాల్గొని నివాళులర్పించి మరో కరెంటు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు,ఎం సుబ్బారావు, రంగయ్య, వైదన వెంకట్, చినజాన్ సైదా, సత్యనారాయణ రాజు, అచ్చిరెడ్డి, కోయ శీను, రాజు, డేవిడ్, జక్రం, దీనమ్మ, కొండమ్మ, సిపిఎం సిలార్ రామారావు, వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలను తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి) మీటర్లు రీడింగ్ తీస్తూ ఉపాధి పొందుతున్న వాళ్లందరూ ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన దుస్థితి ఎదురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకురాలు దేవ భక్తుని నిర్మల, సిపిఐ నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, తాడి పర్తి రామ కృష్ణ, మహిళా సమైక్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, సిహెచ్ విజయలక్ష్మి, నాయకులు తురక లక్ష్మయ్య ఎం రామకృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ , సిపిఎం సీనియర్ నాయకులు ఎస్. ధనుంజయరావు, సిపిఎం పార్టీ నాయకులు బూర సుబ్రహ్మణ్యం, చిరువోలు జయరావు, టి చంద్రపాల్, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులు ఎండి యూనస్, జాతీయ వికలాంగుల ఐక్యవేదిక నాయకులు నారాయణ, సిపిఐ నాయకులు రామారావు, మచిలీపట్నం కోనేరు సెంటర్ పెద్ద ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి

మారుతీ, గోపాలరావు

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలో బషీర్బాగ్ అమరవీరుల సాక్షిగా మరో కరెంటు ఉద్యమాన్ని కొనసాగించాలని ప్రతిన చేయడం జరిగిందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోపాలరావు తెలిపారు. వామపక్షాల పిలుపుమేరకు గురువారం ఐదు గంటలకు వినుకొండ శివయ్య స్తూపం సెంటర్లో నిరసన కార్యక్రమం అమరవీరుల సాక్షిగా ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 15 వేల కోట్ల రూపాయల కరెంటు చార్జీలు తగ్గించాలని, ట్రూ అప్ చార్జీల పేరుతో మరో 12 వేల కోట్ల రూపాయల ఛార్జీల పెంపుదల ఆలోచనలు విరమించుకోవాలని, అవినీతితో కూడిన ప్రజా వ్యతిరేకమైన కరెంటు స్మార్ట్ మీటర్ల బిగింపును విరమించు కోవాలని, సోలార్ ఎనర్జీ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని కోరారు. ప్రజలపై ఈ ఒప్పందాల ఫలితంగా స్మార్ట్ మీటర్ల వల్ల కరెంటు చార్జీలు విపరీతంగా పెరగబోతున్నాయని, స్మార్ట్ మీటర్లు పగలగొడతామని ఆ మీటర్లు బిగించడానికి వచ్చిన వారికి ఖచ్చితంగా తెలపాలని వారన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు మేము అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచబోము అని గత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఒప్పందాలు చేసుకున్న సోలార్ ఎనర్జీ, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను ఆనాడు ప్రతిపక్షంలో ఉండి వ్యతిరేకించిన తెలుగుదేశం ప్రభుత్వం ఈనాడు ఏ విధంగా వాటిని అమలు చేస్తుందని వారు ప్రశ్నించారు ఈ విధంగా కరెంటు చార్జీలు మోపడాన్ని ప్రజలను మోసం చేయడమేనని వారు తీవ్రంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవల పూడి రాము, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. సుబ్బారావు, సీపీఐ పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, ఎ. పవన్ కుమార్, కొప్పరపు మల్లికార్జునరావు, షేక్ మస్తాన్, జల్లి వెంకటేశ్వర్లు, బి.నాగ బ్రహ్మం, సీపీఎం నాయకులు కే హనుమంత రెడ్డి, బొంకూరు వెంకటేశ్వర్లు, కె.చిదంబరం, నవీను, జాన్ సిపిఐ ఎంఎల్ లేబరేషన్ నాయకులు షేక్.ఫిరోజ్, భాస్కర్, ప్రసాదు లింగాచారి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల పోరు బాటలో

(మొదటి పేజీ తరువాయి) అవుతున్నారని తెలిపారు. దీనికి తోడు స్మార్ట్ మీటర్లను బలవంతంగా ఇళ్లకు బిగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రజాసంఘాలు ప్రజలను చైతన్యపరుస్తున్నాయని భవిష్యత్తులో మహోద్యమానికి శ్రీకారం చుట్టి అమరవీరుల వారసత్వాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, కె.నళినికాంత్ అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, రాష్ట్ర నాయకులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, నగర కమిటీ సభ్యులు మంగా శ్రీనివాసరావు, వీరిగినేని వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర రెడ్డి, చల్లా మరియదాసు, జంగాల చైతన్య, ధూపాటి వెంకటరత్నం, నగర సమితి సభ్యులు సురేష్, జగన్నాథం, ఆకిటి రామచంద్రుడు, విఠల్ రెడ్డి, కొల్లి రంగారెడ్డి, షేక్ వలి, పచ్చల శివాజీ, యశ్వంత్, సీపీఐ ఎంఎల్, ఎంసీపీఐయూ, సీపీఐ ఎంఎల్ ప్రజాపోరు నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, నాగలక్ష్మి, కోటేశ్వరరావు, వామపక్ష నాయకులు ఎన్.భావన్నారాయణ, బి.ముత్యాలరావు, ఎంఏ చిష్టి, సుధాకిరణ్, ఎల్.అరుణ, బి.లక్ష్మణరావు, కె.శ్రీనివాసరావు, వామపక్ష కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణాజలాల పైపులైన్ల పనుల్లో తీవ్ర జాప్యం

(మొదటి పేజీ తరువాయి) ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వరకు కిడ్నీ బాధితులతో ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్రను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ పాదయాత్రను ప్రారంభించారని తెలిపారు. ఈ మూడు రోజులపాటు 100 కిలోమీటర్లు పాదయాత్ర చేసి 29వ తేదీ కిడ్నీ బాధితులతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్య తీవ్రతను వివరించడం జరిగిందని తెలియజేశారు. శుద్ధిచేసిన కృష్ణా జలాలు ఏ కొండూరు తరలించడానికి కేంద్ర జలజీవన్ మిషన్ ద్వారా రూ.50 కోట్లు మంజూరైనా ఇంకా పనులు నత్తనడక సాగుతున్నాయని జూన్ మాసంలోనే కృష్ణాజలాలు అందిస్తామని ప్రగల్భాలు పలికిన రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ఎద్దేవా చేశారు. సీపీఐ పోరాట ఫలితంగా మండలంలో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నా అవి బాధితులకు అరకొరగానే అందుతున్నాయని పాదయాత్ర ప్రారంభించి నేటికి సంవత్సర కాలం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే వ్యాధి తీవ్రత వల్ల ఆర్థిక స్తోమత లేని కిడ్నీ బాధితులు వందలాదిగా తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని శుద్ధిచేసిన కృష్ణా జలాలు సకాలంలో అందించి ఉంటే చనిపోయేవారు కాదన్నారు. మరో ప్రాణం బలి కాకముందే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వచ్చే సెప్టెంబర్ నాటికి శుద్ధిచేసిన కృష్ణా జలాలు ఏ కొండూరు మండలానికి అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి పోరాటానికి సిద్ధమవుతామని, అవసరమైతే తిరిగి పాదయాత్రను చేస్తామని హెచ్చరించారు.

వరదలను ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి) ఎక్కువగా ఉన్నందున ఎస్‌డిఆర్ఎఫ్ బృందాన్ని ఒకటి పంపవలసినదిగా కోరామని, జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కలెక్టరేట్‌లో కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశామని, సహాయక చర్యల కోసం ఎవరైనా 08672-252572 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు. బుడమేరు పరిదిలో కొంత వర్షపాతం నమోదు కావడంతో గత ఏడాది వచ్చిన వరదల తాకిడికి గురైన ప్రాంతా లను దృష్టిలో ఉంచుకుని ఆ ప్రాంత గ్రామస్తులను అప్రమత్తం చేశామన్నారు. సురక్షిత ప్రాంతాల్లో వరద సహాయక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయించామని, వరద ఉధృతి పెరిగితే లంక గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా వారిని తరలించి ఎక్కడ ఉంచాలో ఆర్డీఓలకు సూచించామన్నారు. ఇప్పటివరకు వరదల వలన పంట నష్టం ఏమీ లేదని, లంక గ్రామాల్లో ముఖ్యంగా ఎడ్లంకలో వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నందున ఆ ప్రాంతంలో భూమి కోతకు

గురవుతోందన్నారు. రాష్ట్రస్థాయిలో సెంట్రల్ డిజైన్ కార్యాలయం నుండి గురువారం ఒక బృందం ఆ ప్రాంతాన్ని తనిఖీ చేశారని, వారిచ్చే నివేదికకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. యూరియా సరఫరాపై మీడియా ప్రతినిదులు అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ సమాధానం చెబుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియాఉ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు పంపిణీ చేశామని, కొన్ని అనివార్య కారణాల వలన కొందరు రైతులు ఆందోళన

చెందుతున్నారన్నారు.

టీడీపీ మహిళ విభాగాల కార్యవర్గాల ఎంపిక

విశాలాంధ్ర-నాదెండ్ల : తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ నాదెండ్ల మండల స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు నిర్వహించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలలో భాగంగా నాదెండ్ల మండల తెలుగు రైతు కార్యవర్గాన్ని, తెలుగు మహిళ విభాగం కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాదెండ్ల మండల తెలుగు రైతు కమిటీ అధ్యక్షులుగా యనమదల సూర్యనారాయణ , ప్రధాన కార్యదర్శిగా గోపు చిన్నపురెడ్డి లను ఎన్నుకున్నారు. నాదెండ్ల మండల తెలుగు మహిళా విభాగం అధ్యక్షులుగా తోట జ్యోతి ,ప్రధాన కార్యదర్శిగా అరే శిరీషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

Notice

Before the Hon'ble Deputy Registrar of Chits:: Guntur

Dispute No.:58/2023

Between:

M/s.Kalpataruvu chits (india) pvt ltd., Rep.by its Foreman S.Dinesh Reddy, Authorized to Rep.by it's Branch Manager/Authorized signatory

- Disputant

And

Mamillapalli Peda Guru Swamy & 4 Others - Opponents

To

Opp. No-4: Kundeti Lakshmi Narayana, S/o. Seshaiah, Watchman, MBTS Polytechnoc College,Nallapadu(PO), Guntur(DT) - 522 005.

Please take notice that the above dispute is filed against **opponent -4** of you and Others for Recovery of Chit amount and the same is posted to **Dt: 23-09-2025** for the appearance of you Before the Hon'ble Deputy Registrar of Chits , Guntur @ 10-30 AM. If you fail on that day the matter will be heard and decided Ex-party basis on the material available.

(By order of the Deputy Registrar of Chits,Guntur)

Order Date:26-08-2025

Hearing Date:23-09-2025

Kalyanam Krishna Murthy,
Advocate for Disputant,
Sitaram Nagar 5th line, Guntur.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్. నెం.1117/2022

బిట్వీన్:

కత్తుల రాము - వాది (పిటీషనరు)

మరియు

పీట కళావతి - ప్రతివాది (రెస్పాండెంటు)

టు,

పీటా కళావతి, భర్త శ్రీనివాస రావు, నివాసం: ప్లాటు నెం.101, చాతుర అపార్టుమెంట్స్, చుట్టుగుంట, గుంటూరు (సిటీ & జిల్లా)

పై నెంబరు **దావా నెం.1117/2022లో** ప్రతివాది మరియు సదరు దావాలోని **ఐ.ఎ.నెం.285/2022** ఇంజంక్షన్ పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు / నోటీసులు పంపించినను ముట్టనందున మీకు సమన్లు/ నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని శ్రీ కోర్టు వారు **ది.08-10-2025కి** వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు **ఉగం.10-30ని.లకు** పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు దావా మరియు ఐ.ఎ. పిటీషను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది.08-10-2025

కేసానుపల్లి వెంకట శ్రీరామ్ సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్, 6/4 అరండల్ పేట,
గుంటూరు.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాచర్ల

O.S. NO : 430/2023

బిట్వీన్ :

కపిలవాయి లక్ష్మయ్య తండ్రి హనుమంతరావు - వాది.

వర్సెస్

చుందూరు గోవిందాచారి తండ్రి వీర లాలా చారి - ప్రతివాది.

కండక్టర్ మాచర్ల, APSRTC, R/O D.NO : 11-3-446/2B, వినాయకుని గుట్ట, మాచర్ల పట్టణం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు బత్తాలు దావాసమను అందు నిమిత్తం పంపినను, ప్రతివాది బుద్ధి పూర్వకంగా తీసుకొనక వేరే కారణాలతో వెనక్కి పంపుచున్నాడు. కావున ఈ పేపర్ ప్రకటననే దావా సమనుగా భావించి **ది.08-10-2025న ఉదయం 10:30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై, ప్రతివాది ప్రత్యక్షంగా గాని వకీలు ద్వారా గాని తన ఆక్షేపణలను తెలుపగలడు. లేనియెడల అతని పరోక్షమున పై దావాను శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

వాయిదా ది.08/10/2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

గంగుల శ్రీనివాసరావు, బి.ఏ, ఎల్.ఎల్.బి
న్యాయవాది, మాచర్ల - **522426.**
సెల్ నెం : **9949436276,6300668405.**

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ గుంటూరు వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెద్యూలు దాఖలా ఆస్తిని పల్నాడుజిల్లా, నరసరావుపేట టౌను, వెంగళరెడ్డి నగర్, డోర్.నెం.13-4-64/8 కాపురస్తులు షేక్ అబ్దుల్ రహీంగారి కుమారుడు గౌస్ మొహిద్దీన్ గారు ది.24-05-2017న సెటిల్‌మెంటు దస్తావేజు నెం.6025/2017 యస్.ఆర్.ఓ. నరసరావుపేట ద్వారా రిజిష్టరు పొంది సర్వ సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవించుచున్న ఆస్తిని తనఖాగా వుంచి మా క్లయింటు వద్ద ఋణము పొందబోవు చున్నందున ఎవరికైనా షెద్యూలు దాఖలా ఆస్తిపై గాని, పొందబోవు ఋణము పై ఏవిధమైన అభ్యంతరములు, హక్కులు, తనఖాలు, తాకట్లు, కోర్టు జప్తులు, అగ్రిమెంట్లు, సెక్యూరిటీలు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోగా వ్రాతపూర్వకంగా తమ అభ్యంతరములు ఈ క్రింది అడ్రస్ నందు తెలియజేయవలెను. అటుల గడువులోగా ఎట్టి అభ్యంతరములు రానిచో మా క్లయింట్ ఋణం మంజూరు చేసెదరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెద్యూలు ఆస్తిని గాని, మా క్లయింటు హక్కులను గాని, బైండు చేయజాలవు.

షెద్యూలు:గుంటూరుజిల్లా, ప్రస్తుతం పల్నాడుజిల్లా, నరసరావుపేట సబ్.డి., నరసరావుపేట మునిసిపాలిటి లోని వెంగళరెడ్డి నగర్ ఏరియాకు చెందినట్టి నరసరావుపేట మునిసిపల్ పాత వార్డు నెం.25రు, కొత్తవార్డు నెం.8రు, టి.యస్. నెం. 1559/2రు, బ్లాకు నెం.2/27రు, అసెస్‌మెంటు నెం.1024002032రు, డోర్.నెం.13-4-64/8రుగా గల చ.గ.48.4లు ఖాళీ స్థలమునకు **హద్దులు.తూర్పు:**షేక్ హసన్ గారి ఇంటి హద్దు, **దక్షిణం:** మునిసిపల్ రోడ్డు హద్దు,**పడమర:** కొత్తూరి బాల మురళీ గారి ఇంటి హద్దు, **ఉత్తరం:**షేక్ గౌస్ బాషా వగైరాల ఇంటి హద్దు.

M/s. KOTAMRAJU LAW ASSOCIATES,
డోర్ నెం.87-142/1, సాంబశివ నగర్,
లాలుపురం రోడ్డు,చుట్టుగుంట, గుంటూరు,సెల్: 94903 43123

సూపర్ సిక్స్ హిట్‌తో అందరి చూపు ఏపీ వైపే: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గంలో విద్యార్థులకు ఉపాధి కల్పించే విధంగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరిశ్రమలు నెలకొల్పుతామని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. శివశక్తి ఫౌండేషన్, పురపాలక సంఘం సంయుక్తంగా అరుణ హాల్ సెంటర్లో నిర్మించిన గురువారం శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి, శివశక్తి ఫౌండేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల హరీష్, సత్య కృష్ణ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ పట్టణంలో నలువైపులా శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు బస్సు షెల్టర్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే పి ఫోర్ కింద తాము 100 కుటుంబాలను దత్తత తీసుకున్నామని, వారికి విద్య, వైద్యం, గృహవసతి అన్ని వసతులు కల్పిస్తామని, వారు ఆర్థిక ప్రగతి సాధించేవరకు తాము ఆదుకుంటామని జీవీ అన్నారు. అలాగే ఎన్నికల ముందు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలవుతున్నాయన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలన్నింటిపై ప్రజల నుంచి మహా స్పందన వస్తుందన్నారు. అలాగే ఏపీలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వైపు ఇతర రాష్ట్రాలు కూడా చూస్తున్నాయన్నారు. కాగా ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రమంతా అప్పుల కుప్పగా తయారై, భయం కరమైన ఆర్థిక దోపిడీ జరిగిందన్నారు. ఐదేళ్ల బొల్లా బ్రహ్మనాయుడు పాలనలో పట్టణంలో ఒక్క బస్సు షెల్టర్ నిర్మించలేదని విమర్శలు చేశారు. గోనుగుంట్ల హరీష్ మాట్లాడుతూ 1998లో వినుకొండలో స్థాపించిన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా గత 28 ఏళ్లుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ, అగ్ని బాధితులను ఆదుకుంటూ ఫౌండేషన్ ప్రజాసేవలో నిమగ్న మై ఉందన్నారు... ఫౌండేషన్ మరింత విస్తృత పరుస్తూ నిరుద్యోగులు, విద్యార్థుల కోసం పలు పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రూపకల్పన చేస్తున్నామన్నారు. జిడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ గత 28 ఏళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకుందని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాటలు ఎవరు నమ్మరని, ఆనాడు జివి ఆంజనేయులు ఘాట్ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించి అందరం కలిసి 65 లక్షల నిధులు కూడా సేకరించడం జరిగి రెండు కిలోమీటర్ల రోడ్డు కూడా వేయడం జరిగిందన్నారు. ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో బహిరంగ చర్చకు రావాలని బొల్లాకు, మక్కెన సవాల్ విసిరారు.

ఈ కార్యక్రమంలో కూటమి నేతలు లగడపాటి వెంకట్రావు, ఎన్. శ్రీనివాసరావు, యార్లగడ్డ లెనిన్ కుమార్, పి.వి. సురేష్ బాబు, కే నాగ శ్రీను, మేడం రమేష్, బొంకూరి రోశయ్య, పి.దాసయ్య, మునిసిపల్ కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్, మునిసిపల్ సిబ్బంది, శివశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

ఉడత సామ్రాజ్యంకు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : ఐదో వార్డుకు చెందిన సీపీఐ సానుభూతిపరురాలు ఉడత సామ్రాజ్యం అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలకు హాజరైన సీపీఐ నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, గజవల్లి వెంకటకృష్ణ, బత్తుల గిరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండల పరిధిలోని అన్నవరం, రాజుపాలెం మండల పరిషత్ పాఠశాలలను ఎంఈఓ కె.ఎఫ్ కెనడి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల హాజరుశాతంతో పాటు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

నిమజ్జనానికి ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-కారంపూడి: వినాయక చవితి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో భక్తులు, ప్రజలు గణపతి విగ్రహాలను ప్రతిష్టించారు. వినుకొండ రోడ్డు వద్ద గల సాగర్ మెయిన్ కెనాల్ బ్రిడ్జి వద్ద నిమజ్జన కార్యక్రమాలు నేపథ్యంలో పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. సిఐ టి.వి. శ్రీనివాసరావు, ఎస్సై వాసు పర్యవేక్షణలో నిమజ్జన సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బ్రిడ్జి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ ముందస్తు చర్యల పట్ల మండల ప్రజలు, గణేష్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై వాసులను అభినందించారు.

ఘనంగా వినాయకచవితి

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో పలు చోట్ల చవితి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు. రాత్రివేళ మండపాల వద్ద విద్యుత్ దీపాలతో పోటాపోటీగా అలంకరణలు చేశారు. చెంచుపేటలోని కోగంటి రోహిత్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి ఉత్సవాలలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని పూజలు నిర్వహించారు. రామలింగేశ్వరపేటలో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన గణేశ ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పాల్గొని పూజలు నిర్వహించారు.

రైల్వే ట్రాక్‌పై మృతదేహం

విశాలాంధ్ర-పొన్నూరు : నిడుబ్రోలు రైల్వే ట్రాక్‌పై గురువారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం రేగింది. గుర్తుతెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అనే విషయం తెలియ రాలేదు. రైల్వే అధికారులు బాపట్ల రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.

నాగళ్ల, యార్లగడ్డ, కోట వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి: పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం నాగళ్ళ రామకృష్ణయ్య (31) వ వర్ధంతి, యార్లగడ్డ సుబ్బారావు (27) వ వర్ధంతి, కోట శ్రీరామ్ మూర్తి (19)వ వర్ధంతులను ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందించిన మహనీయులు కామ్రేడ్ నాగళ్ళ రామకృష్ణయ్య పెదవడ్లపూడి గ్రామ సర్పంచ్‌గా రెండుసార్లు పనిచేశారని, మంగళగిరి తాలూకా సమితి ఉపాధ్యక్షులుగా పనిచేసినప్పుడు, కామ్రేడ్ వేములపల్లి శ్రీకృష్ణ రెండుసార్లు శాసనసభ్యులుగా గెలిపించడంలో కృషి చేశాడని కొనియాడారు. యార్లగడ్డ సుబ్బారావు ఈ ప్రాంతంలో సుప్రసిద్ధ ప్రజానాయకుడు చిన్నకాకాని గ్రామంలో అనేకమంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇప్పించారు.ఆత్మకూరు గ్రామ నీటి సంఘాల అధ్యక్షుడిగా వ్యవసాయ రంగానికి ప్రతి ఎకరానికి నీరు సరఫరా చేయటంలో ఎంతో శ్రమించినటువంటి నాయకుడు యార్లగడ్డ సుబ్బారావు అని అన్నారు. కోట శ్రీరామ్ మూర్తి మంగళగిరి పట్టణంలో అనేకమంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం ఇల్లపట్టాల కోసం పోరాటం చేసి కౌన్సిలర్గా మున్సిపల్ వైస్ చైర్మన్గా పనిచేసినటువంటి వ్యక్తులు వారి జీవితకాల మొత్తం కూడా కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సేవలో నిస్వార్థ సేవను అందించారని కొని ఆడారు. అటువంటి వారి అమరవీరులు స్ఫూర్తిని ఆశయాలను ముందుకు కొనసాగిస్తామని అన్నారు. అలాగే పెద్ద వడ్లపూడి గ్రామంలోని పంచాయతీ సెంటర్ వద్ద నాగల రామకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెదవడ్లపూడి గ్రామంలో గల చైతన్య నగర్ జ్ఞాన సాయిబాబా మందిరంలో నాగళ్ళ రామకృష్ణయ్య 31వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తిరుపతయ్య, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలు మర్రి నాగేశ్వరరావు,బత్తూరి మోహనరావు, జవ్వాది సాంబశివరావు, పంతగాని మరియదాసు, కటారి జేసుదాసు, పి సత్యనారాయణ, జి దుర్గారావు, యు సత్యనారాయణ, ఏ శ్రీను, ఎస్.కె, వర్ధంటి శివ, గుంటక సాంబిరెడ్డి, మల్లెల శ్రీను బి శంకర్, ఎండి బెగ్, టి శేషు, సిహెచ్ రంగా, సిపిఐ దుగ్గిరాల మండల శాఖ కార్యదర్శి కరీముల్లా, ఆవుల బసవ పున్నయ్య, చిట్టి బొమ్మ శ్రీనివాసరావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, జవ్వాది వీరయ్య, సైకం శివయ్య, నాగళ్ళ రామకృష్ణ, సింహాద్రి వెంకటేశ్వరరావు, తదితరులు ఆయా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

గణపతికి దేగల దంపతుల పూజలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నాజ్ సెంటర్‌లోని ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ నందు నిర్వహించిన కార్యసిద్ధ మహాశక్తి గణపతి విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ చైర్మన్ దేగల ప్రభాకర్, సతీమణి దేగల భువనేశ్వరి సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బొజ్జ గణపయ్యకు పట్టు వస్త్రాలు సమర్పించారు. దేగల మాట్లాడుతూ విఘ్నాలు లేకుండా రాష్ట్ర అభివృద్ధికి దైవాశీస్సులు ఉండాలన్నారు. విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతపై కేంద్రంతో పోరాడాలి

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, రాష్ట్రానికి కావాల్సిన యూరియా కేటాయించే వరకు కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీలేని పోరాటం చేయాలని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దిలీప్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత సమస్యతో రైతాంగం సతమతమౌతున్న నేపథ్యంలో దిలీప్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రాష్ట్రవ్యాప్తంగా రైతాంగాన్ని నైరాశ్యంలోకి నెట్టిందని అన్నారు. ఖరీఫ్‌కు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నామన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ, తీరా రైతులు పంట వేసాక అటు సాగు నీరు అందక ఇటు యూరియా కొరతతో సతమతమౌతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి కేంద్రంపై ఒత్తిడి తెస్తేనే మనకి రావాల్సిన మిగులు యూరియా వస్తుందని అన్నారు. ఖరీఫ్ సాగుకు 6.2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికి రాష్ట్రానికి కేవలం 2.7 లక్షల మెట్రిక్ టన్నులే వచ్చిందని, ఇంకా ఈ సీజన్‌కి రాష్ట్రానికి 3.5 లక్షల మెట్రిక్ టన్నుల అవసరం ఉందని తెలిపారు. అక్రమ నిల్వలను నియంత్రించి, యూరియా నిల్వలను పెంచి ఖరీఫ్ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసారు.

రైతుల సమస్యలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. ఇటీవల చిలకలూరిపేట మార్కెట్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, కార్యవర్గాన్ని గురువారం సీపీఐ నాయకులు కలసిశాలువలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను కాపాడుకునేందుకు గిడ్డంగులను పెంచాలని, రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేయాలని సూచించారు. నూతన కార్యవర్గం రైతులకు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి ధనరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుబాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల తదితరులు ఉన్నారు.

రాఘవయ్యకు విశిష్ట విద్యావేత్త అవార్డు

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక పీఏఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్యకు తమిళనాడులోని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ విల్లుపురం 'సైంటిఫిక్ లారెల్స్' నుంచి విశిష్ట విద్యావేత్త అవార్డును గురువారం అందుకున్నారు. మూడుదశాబ్దాల విద్యాబోధన, సురక్షిత వ్యవస్థలు, కృత్రిమ మేధస్సులో ప్రతిభావంతమైన పరిశోధన, అనేక జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులతో వీరరాఘవయ్యకు ఈ అవార్డు దక్కింది. ఈసందర్భంగా కళాశాల అధ్యక్ష,కార్యదర్శులు కాళహస్తి సత్యనారాయణ, లావు రత్తయ్య, సహకార్యదర్శి నర్రా బాలకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వీరరాఘవయ్యకు అభినందనలు తెలియజేశారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాల అందజేత

విశాలాంధ్ర-గురజాల: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం నుండి ఓ ఎన్ఆర్ఐ అభిమానాన్ని చాటుకుంటున్నాడు. గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామానికి చెందిన కావూరి రామారావు స్థానిక శ్రీ అనిగ్రేస్ వృద్ధాశ్రమానికి 15వ మాసం సందర్భంగా బుధవారం నిత్యావసరాలు, వంట నూనె, కూరలు అందించాడు. జూన్, 2024 నుండి చేయూత కార్యక్రమ పేరుతో వృద్ధాశ్రమానికి సాయం అందిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ప్రతినిధి గూడూరి జానకిరామ్, యువకులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరులకు ఘన నివాళి

దాచేపల్లి: బషీర్ బాగ్ షహీద్ చౌక్ వద్ద విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనలో పోలీసులు

జరిపిన కాల్పుల్లో ప్రాణాలు అర్పించిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నివాళి అర్పించారు. దీనిలో భాగంగానే సీపీఐ నాయకులు దాచేపల్లిలో నిరసన ప్రదర్శన చేశారు. నారాయణపురంలోని స్తూపం వద్ద ఏర్పాటు చేసిన ఆందోళనలో పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను కూడా తగ్గించాలని కోరారు. మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, పార్టీ నేతలు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారా యణ, మురికిపూడి సర్వయ్య, ఆనంద్ కుమార్, రాజశేఖర్, రేపూరి రామయ్య, నాసరయ్య, కొండలు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ: బషీరాబాద్‌లో విద్యుత్ కాల్పుల్లో మరణించిన ముగ్గురు యువకుల ఆత్మకు శాంతి

చేకూరాలని కోరుతూ గురువారం తాడికొండ బస్టాండ్ సెంటర్లో రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దినం చేపట్టార్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదలపై భారం మోపిందన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, ఇమ్మడి రామారావు, జోషి, భద్రయ్య, కోటిరెడ్డి పాల్గొన్నారు.

తాడేపల్లి: విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాదులో బషీరాబాద్ వద్ద జరిగిన పోరాటంలో

అమరులైన వారి త్యాగాల స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ, సిపిఎం పిలుపునిచ్చారు. గురువారం తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్లో సిపిఐ, సిపిఎం సంయుక్త ఆధ్వర్యంలో సంస్కరణ కార్యక్రమం జరిగింది. సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శులు తుడిమెల్ల వెంకటయ్య, ముసునూరు సుహాసు, షేక్ బాషా, ప్రసాద్, రాజు, అలీ, లక్ష్మణ్, సిపిఎం నాయకులు జొన్న శివశంకర్రావు, పట్టణ కార్యదర్శి బురగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, గాదె సుబ్బారెడ్డి, డివి భాస్కర్ రెడ్డి, వై.బర్నబాస్, డి.విజయబాబు, కె.మేరీ, బాబ్జి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గత వైసీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ప్రజలపై బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే

అప్పటి ప్రతిపక్ష టీడీపీ నాయకులు స్మార్ట్ మీటర్ల బద్దలు కొట్టాలని, తాము అధికారంలోకి వస్తే కరెంట్ బిల్లులు పెంచబోమని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుస్తుందని, ప్రజలు ఐక్యంగా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. రాష్ట్రంలోని వామపక్షాల రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా బషీరాబాగ్ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ రాష్ట్రంలో కరెంటు ఉద్యమాలకు ప్రతిన బూనాలని గురువారం ఎన్ఆర్‌టీ సెంటర్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 25 యేళ్ల కిందట విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేశారన్నారు. దానికి నిరసన తెలియజేసిన వారిపై కాల్పులు జరిపి, పోలీసులతో లాఠీ ఛార్జి చేసిన సంఘటన ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. ఆ తర్వాత ప్రభుత్వాలు అవే సంస్కరణలను అమలు చేసి ప్రజలపై విద్యుత్ భారాలను మోపుతున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లను మొదట ప్రభుత్వ కార్యాలయాలు, కిరాణా అంగళ్ళు, స్మార్ట్ సిటీలూ అంటూ ప్రభుత్వం బిగించుకుంటూ పోతుందని దీనిని మొదట్లోనే ప్రతిఘటించకపోతే ప్రతి ఇంటిలో స్మార్ట్ మీటర్లు వస్తాయన్నారు. అనంతరం స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. స్మార్ట్ మీటర్లు బిగించ దానికి వస్తే ప్రతిఘటించాలన్నారు. కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన రావు, సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీపీఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి ధనరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, చిరంజీవి, సుబ్బారావు, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దుగ్గిరాల: విద్యుత్ సంస్క రణలకు వ్యతిరేకంగా హైదరాబాదులో బషీర బాద్ వద్ద జరిగిన పోరాటంలో అమరులైన వారి త్యాగాల స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్య మించాలని పలువురు వామపక్ష నాయ కులు పిలుపునిచ్చారు. దుగ్గిరాల మండలం ఆధ్వర్యంలో సంస్కరణ కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని గ్రామాల్లో మంచికల పూడి, చిలువూరు, తుమ్మపూడి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

వామపక్షాల నాయకులు మాట్లాడుతూ 2000లో ఆనాటి టిడిపి ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణ తీసుకు వచ్చి ప్రజలపై పెను వారాలు మోపిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన విద్యుత్ వ్యతిరేక పోరాట ఉద్యమంలో లక్షలాదిమంది పాల్గొని ఉద్యమించారని అన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తితో మరల ఆంధ్రప్రదేశ్లో స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రభుత్వం తీసుకుని నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని విద్యుత్ వినియోగదారులకు పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగా, లేనప్పుడు మరొకరకంగా పాలక పార్టీల నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పిన మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట తప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల సీపీఐ కార్యదర్శి షేక్ కరిముల్లా, మండల సహాయ కార్యదర్శి కరిముల్లా, జెట్టి బాలరాజు పాల్గొన్నారు.

పెదకూరపాడు : వామపక్షాలు, సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో అధికంగా పెరిగిన విద్యుత్ ధరలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల దినోత్సవం గురువారం నిర్వహించారు. మండల కేంద్రమైన అమరావతిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వద్ద ముందుగా అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలకు పూలతో నివాళులర్పించారు. అనంతరం పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో మళ్ళీ ఉద్యమం చెయ్యాల్సి వస్తుందని తెలియజేస్తూ ఆనాటి ఉద్యమం అనంతరం కొంతకాలం పాలకులు విద్యుత్ ధరలు పెంచడానికి సాహసించలేక పోయారని, వైఎస్ జగన్ వచ్చిన తరువాత ధరలు పెంచారని దుయ్యబట్టారు. సీపీఎం కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ ఆనాటి-ఈనాటి తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండి ప్రజలందరికి విద్యుత్ తప్పనిసరి కాబట్టి విద్యుత్ ధరలు ఎంత పెంచినా మాట్లాడరని ఇష్టం వచ్చినట్లు పెంచడంతో వామపక్షాలు గళమెత్తాయి. చలో హైదరాబాద్ పిలుపుతో హైదరాబాద్ చేరుకోగా

బషీరాబాగ్‌లో పైశాచికంగా పోలీస్ వారు చేసిన దాడిలో వామపక్ష శ్రేణులు అశువులు బాశారని తెలియజేస్తూ ఈనాడు మోదీ షరతులకు తలొగ్గి గతంలో ఇచ్చిన మాటను తప్పి స్మార్ట్ మీటర్లు బిగించడానికి పూనుకుంటుందన్నారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటను పాలకులు నిలబెట్టుకోవాలని తెలియజేశారు. అమరావతి మండల సీపీఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు, అమరావతి పట్టణ సీపీఐ కార్యదర్శి శీలం ముని, అమరావతి మండల సీపీఐ కార్యవర్గ సభ్యులు బందారావూరి విశ్వనాథం, మంత్రాలు, ఆవులు చిన్న, రాములు, అంజి, జొన్నపాల కోటేశ్వరరావు, సీపీఎం నాయకులు ఎస్‌కే మోహిద్దీన్, నాగరాజు, నాగబాబు, ప్రజా సంఘాల నాయకులు ప్రసాదు, బ్రహ్మం పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం హైదరాబాద్

బషీరాబాగ్‌లో జరిగిన ఉద్యమ కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరులను స్మరించుకుంటూ, వారి 25వ వర్ధంతి సందర్భంగా గురువారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రతిజ్ఞ దినం కార్యక్రమం సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఒక మౌలిక హక్కు దానిని వ్యాపార దోరణిలోకి నెట్టడం ప్రజల జీవన ప్రమాణాలను క్షీణింపజేస్తోంది. బషీరాబాగ్ ఉద్యమం విద్యుత్ భారాల వ్యతిరేక పోరాటానికి చిహ్నం. అనంతరం ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, చిన్ని సత్యనారాయణ, జవ్వాది సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, గుంటక సాంబిరెడ్డి, పంతగాని మరియదాసు, ఆకురాతి శ్రీనివాసరావు, గండికోట దుర్గారావు, శివ, రంగా, భాష, ఉయ్యాల సత్యనారాయణ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, మల్లెల శ్రీను, బాపనపల్లి శంకర్రావు, సీపీఎం జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి వీవీ జవహర్‌లాల్, పి.బాలకృష్ణ, ఎం.బాలాజీ, ఎస్.గణేష్, సీపీఐ ఎంఎల్ నాయకులు కోటేశ్వరరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరులో: బషీరాబాగ్ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పోలీసుల కాల్పులకు

బలైన అమరుల 25వ వర్ధంతి సందర్భంగా గురువారం తుళ్లూరు సెంటర్లో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించి ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ అప్పట్లో ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విద్యుత్ సంస్కరణలు చేపట్టిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీల పేరుతో పేదలపై భారం మోపడం సరైంది కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు. పాత మీటర్లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఎం.రవి, పేరం బాబురావు, సీపీఐ నాయకులు షేక్ నాగుల్ మీరావలి, తోకల అనురాధ, బెజవాడ యాకోబు, తోకల జయమ్మ, కురగంటి మరియా బాబు, కంభంపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలో గురువారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్లో ఆదాని స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. 2000 ఆగస్టు 28న విద్యుత్తు చార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా వహీద్ చౌక్ బషీర్‌బాగ్ వద్ద గుర్రాలతో తొక్కించి పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా సీపీఐ, సీపీఎం వామపక్షాల ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేపించారు ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీలు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు విప్లవ జోహార్లు మీ త్యాగాలను వృధా

కానివ్వమని మీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ, ఆదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు పెంచిన విద్యుత్ చార్జీలు ట్రూ అప్ చార్జీలు స్మార్ట్ మీటర్లు తదితర ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నామని అన్నారు. నేతాజీ, సత్యనారాయణ, శివాజీలు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాలు మోపే స్మార్ట్ మీటర్లు బిగించేటువంటి చర్యలను ప్రజలు ప్రతిఘటించాలనీ కార్పొరేట్ కంపెనీ అధినేత ఆదానీ గ్రూపుకి సంబంధించిన స్మార్ట్ మీటర్లు బిగించేటువంటి ఒప్పందాన్ని అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. అదానీ గ్రూప్ కంపెనీకి మన రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు బిగించేటువంటి ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలపై విద్యుత్ భారాలు మోపబోమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో ఆర్థిక భారాలు ప్రజలపై మోపుతుందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బి.బాబురావు, ఉల్లంగుల శివయ్య, కె.సత్యనారాయణ, ఎస్.నీలాంబరం, కె.రాఘవయ్య, రాము, మహిళ జిల్లా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టీన్, రామిశెట్టి శ్రీనివాసరావు, దర్శి లింగారావు, సిహెచ్ విజయలక్ష్మి, నాదు సత్యనారాయణ, పున్నారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, BONDALAPATI SIRISHRAJA (Old Name), S/o. BONDALAPATI VENKAT RAO, Resident of D.No: 12-7-89/12, Ganesh Vari Veedhi, Kothapeta, Guntur - 522001, Guntur District, Andhra Pradesh. I have changed my name as BONDALAPATI SIREESH RAJA (New Name) S/o. BONDALAPATI VENKAT RAO. Hereafter my name is known as BONDALAPATI SIREESH RAJA (New Name) S/o. BONDALAPATI VENKAT RAO.

CHANGE OF NAME

I, MANGAMURI SIVA GANGADHAR RAO (Old Name), doing Employee, Resident of D.No. 2-154-2, Kanaparru Village, Nadendla Mandal, Palnadu Dist. Has changed my Name to MANGAMURI SIVA GANGADHARA RAO (New Name). Hereafter my name known as MANGAMURI SIVA GANGADHARA RAO

బాల్యవివాహాల అనర్థాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల న్యాయ సేవాధి కారిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం (29న) బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు" పైకౌమార బాలికలకు మొవ్వలో మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మొవ్వ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి, న్యాయ సేవ అధికారిక సంస్థ చైర్మన్ స్వర్ణలత మార్ల గురువారం వెల్లడించారు. "బాల్య వివాహాలు-ఎర్లీ ప్రెగ్నెన్సీ-అనర్థాలు"పై కౌమార (కిశోర) విద్యార్థినులకు మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ అవగాహన సదస్సులో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎస్. ప్రసన్న విశ్వనాథ్, తాసిల్దార్ కే మస్తాన్, ఎస్సై కేవీఎన్ విశ్వనాథ్ తదితరులు పాల్గొంటారన్నారు.

విద్యుత్ రంగ ప్రైవేటీకరణ ప్రమాదకరం

సీపీఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి

విశాలాంధ్ర-గన్నవరం: చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో చేపట్టిన ప్రైవేటీకరణ విధానాలు ప్రజలకు ప్రమాదకరంగా మారుతుందని గన్నవరం సీపీఐ కార్యదర్శి రామచంద్ర జోషి ఆరోపించారు. గురువారం వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్, కరెంటు ఆఫీస్ రోడ్డు సెంటర్లో బషీరాబాద్లో విద్యుత్తు ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, విష్ణు వర్ధన్‌రెడ్డి, బాలస్వామిల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 2001-2004లో చంద్రబాబు నాయుడు అధికారంలో మొదటి విడతగా ప్రపంచ బ్యాంకు రూ.21 కోట్ల డాలర్లు రుణాన్ని అందజేసిందని తెలిపారు. పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపారని విమర్శించారు. నేడు స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజ లకు విద్యుత్ భారాలు మోపుతున్నారని విమ ర్శించారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇప్పటికీ వినియోగదారులపై రూ. 15, 485 కోట్ల సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారాలు మోపి, బడా కార్పొరేట్ శక్తి అదాని ప్రయోజనాల కోసం స్మార్ట్ మీటర్లు రూపంలో దోపిడి పథకాన్ని తెరపై తీసుకొచ్చిన చంద్రబాబుదీనిని అభ్యుదయ వాదులు వామపక్ష పార్టీలు వ్యతిరేకించి విద్యుత్ ఛార్జీలపై భారం పడకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి నూతక్కి రామ్మోహన్‌రావు, చాగంటి పార్టీ వెంకటేశ్వరావు, చాగంటిపాటి భవానీ ప్రసాద్, చాగంటి పాటి అశోక్ కుమార్, శేషగిరిరావు, సీపీఎం కార్యదర్శి ఎం ఆంజనేయులు జిల్లా నాయకులు కలం వెంకటేశ్వరావు అనుమోల వెంకటేశ్వరావు, మిరప నాగేశ్వరావు, సురగాని సాంబశివ రావు, మాదిరెడ్డి చిన్న, కైలే స్వరూప తదితరులు పాల్గొన్నారు.

దోమల వల్ల అనారోగ్యం పాలవ్వకుండా చూడాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : దోమల వల్ల ప్రజలు అనారోగ్యాల భారిన పడకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ నుంచి కమిషనర్ గురువారం వివిధ శాఖాధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా మాన్‌సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ మూడు షిఫ్టుల్లో 24 గంటలు పని చేస్తూ రోడ్లపై నీటి నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిలువ ఉన్న నీళ్లలోయాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తూ దోమల ఉత్పత్తిని ఎక్కడికక్కడ నిరోధించటంతో పాటు దోమల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దోమల వల్ల ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విద్యుత్ చార్జీలు పెంచితే మరో ఉద్యమం తప్పదు

విశాలాంధ్ర-ఉయ్యూరు : ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో, సర్దుబాటు చార్జీలు ప్రతి విద్యుత్ వినియోగదారునిపై భారాలు మోపుతు న్నారని, స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై అధికమైన విద్యుత్ వడ్డనకు ప్రభుత్వం సిద్ధమైందని స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు అన్నారు. గురు వారం హరిబాబు మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాల స్వామిలకు నివాళులు కార్యక్రమం స్థానిక 15వ వార్డులో నిర్వహించారు. ఆనాడు పెద్దఎత్తున విద్యుత్ చార్జీలపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్ర నలుమూలల నుండి హైదరా బాదులోని బషీర్‌బాగ్ నుండి అసెంబ్లీ ముట్టడికి ర్యాలీగా బయలుదేరుతున్న సమ యంలో ఆకస్మాత్తుగా ప్రభుత్వ పోలీసు యంత్రాంగం కాల్పులకు తెగబడిండ న్నారు. ఆనాటి విద్యుత్ ఉద్యమం వల్ల చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికా రం చేపట్టలేకపోయారని, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మరలా విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో మోదీ, అదానీలకు కార్పొరేట్ సంస్థలకు అడుగులకు మడుగులొత్తి మరలా సామాన్య ప్రజలపై విద్యుత్ భారాలు విధించటంపై సంఘటితంగా ఎదురించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాటి విద్యుత్ ఉద్యమం ప్రభావంతో ఈ 25ఏళ్ల కాలంలో ప్రభుత్వాలుఎన్ని మారినా విద్యుత్ చార్జీలు పెంచే యోచనకు సాహ సించలేదని, మరలా చంద్రబాబు ప్రభుత్వం పెంచే మార్గానికి తెరతీస్తే మరలా వామ పక్షాలన్నీ ఏకమై ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరిం చారు. జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కే శివ నాగేంద్ర మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగించడానికి ఎవరైనా గృహ వినియోగ దారుల వద్దకు వస్తే పూర్తిగా వ్యతిరేకించ చండి అని, అవసరమైనచోట సీపీఎం పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. తొలుత అమరవీరులైన రామ కృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి బాలస్వామి చిత్రపటా లకు జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు పి. పవన్, ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్, సీనియర్ నాయకులు రత్నం భాస్కరరావు, బి కీర్తి వార్డు శాఖ కార్యదర్శి వీరయ్య, గోపయ్య, బెత్రా శీను, బాబు ఖాన్, కలపాల రవి, నేమ్మాది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బెజవాడలో డ్రగ్స్ ?

విశాలాంధ్ర-విజయవాడ(క్రైమ్): బెజవాడలో మరోసారి నిషేధిత ఖరీదైన డ్రగ్స్ ను ఈగల్ పోలీసులు బృందం స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు బెంగుళూరు నుంచి విశాఖపట్నం వెళుతున్న ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సును బుధవారం తెల్లవారు జామున విజయవాడ మహానాడు జంక్షన్ వద్ద ఈగల్ టీం పోలీసులు ఆపి తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు విద్యార్థుల బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించగా,19 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ లభించినట్లు తెలిసింది. వారిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.

వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధిగా హరీష్

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధిగా హరీష్, సెక్రటరీ ఆర్గనైజేషనల్ నాగోతి గురురామ్ ప్రసాద్‌ను నియమిస్తూ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. హరీష్ మాట్లా డుతూ వైసీపీలో మొదటి నుంచి పని చేసిన వారికి పదవులు రావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

చల్లపల్లిలో ట్రైనీ కలెక్టర్ పర్యటన

పంచాయతీ కార్యదర్శి విధులు, రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-చల్లపల్లి : ట్రైనీ కలెక్టర్ పర్వీన్ జహీద్ గురువారం చల్లపల్లిలో పర్యటించారు. కలెక్టర్ శిక్షణలో భాగంగా వివిధ శాఖల పనితీరు, అధికారుల విధులు తెలుసుకునే క్రమంలో చల్లపల్లి గ్రామపంచాయితీ కార్యాలయానికి వచ్చి కార్యదర్శి విధులు, బాధ్యతలు తెలుసుకున్నారు. గ్రామ సభలు, పంచాయతీ సమావేశాల నిర్వహణ, ఆదాయ వ్యయాలు, రికార్డుల నిర్వహణ, క్యాష్‌బుక్స్, బిల్స్, హౌస్ టాక్స్ తదితర అంశాల గురించి కార్యదర్శి పి.వి. మాధవేంద్ర రావు వివరంగా తెలియచేశారు. ఈ సందర్భంగా పంచాయతీలోని రికార్డులను ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. చల్లపల్లి ఒకటవ సచివాలయాన్ని సందర్శించి ఉద్యోగుల విధుల నిర్వహణ పరిశీలించారు. నారాయణరావు నగర్‌లో మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి పిల్లలతో మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మికంపోస్ట్ తయారీ గురించి తెలుసుకున్నారు. గ్రామపంచాయితీ పార్కును సందర్శించి సౌకర్యాలు పరిశీలించి ఇటీవల ప్రారంభించిన ఓపెన్ జిమ్‌ను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామసర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఈవో పి.వి. మాధవేంద్రరావు తదితరులున్నారు.

పారదర్శకంగా నిత్యావసర సరుకులు

విశాలాంధ్ర-బంటుమిల్లి: చౌక దుకాణాల ద్వారా పార దర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంత గానో ఉపయోగపడతాయని పెడన నియోజక వర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని నాగేశ్వరరావుపేట గ్రామంలో కూటమి ప్రభుత్వం నూతన ంగా ఏర్పాటుచేసిన రేషన్ స్మార్ట్ కార్డులను గురు వారం శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకపౌర సరఫరాల శాఖలో అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు.ముఖ్యంగా పార దర్శకంగా నిత్యావసర సరుకులు పొందడంతో పాటు కార్డులో ఉన్న క్యూఆర్ కోడ్‌కు స్కాన్ చేస్తే మనం తీసుకున్న నిత్యావసర సరుకుల సమాచారం ఫోన్‌లోకి వస్తుందన్నారు. నూతన సంస్క రణల వలన చౌక దుకాణం డీలర్ నుండి ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు కావలసిన సమయంలో పొందే అవకాశం వచ్చిందన్నారు. కార్డులో ఇంటి చిరునామాలు, కుటుంబ వివరాలు మార్పులు సహజంగా గ్రామవార్డు సచివాలయాలలో దరఖాస్తు చేసుకుంటే అదే రోజు వారు అప్లోడ్ చేస్తారని ఇంటిగ్రేటెడ్ డేటా అప్రోచ్ ద్వారా డేటా అంతా జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, రాష్ట్ర స్థాయిలో పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో కమిషనర్ వద్ద పొందుపరచబడి సమాచార లోపం లేకుండా చేసుకోవచ్చన్నారు.ఎవరికైనా ఏమైనా ఇబ్బంది ఉంటే కార్డు పైన ఉన్న 196 కాల్‌సెంటర్ నంబర్‌కు ఫోన్‌చేసి చెప్ప వచ్చన్నారు. గుర్తింపు కార్డు లాగా పనిచేస్తుందన్నారు.

లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ(క్రైం): వ్యాపారంలో ఆర్థికంగా నష్టపోవడంతో లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన గురువారం విజయవాడ సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. విజయ వాడ సీతారాంపురంకు చెందిన పసుపులేటి వెంకట రామారావు(58) లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం నిర్వహిస్తుం టారు. ఇంటి కిందే తన ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం నిర్వహిస్తుం టారు. ఇటీవల వ్యాపారంలో నష్టాలు రావ డంతో అతని మరింత కుంగదీశాయి. కార్యాలయంలోనే ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న సూర్యారావు పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పమిడిముక్కల: కృష్ణాపురం శివారు రాజారావుపేటకు చెందిన కావాటి రాజకుమారి మృతి చెంద డంతో మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఆదేశాలతో మట్టి ఖర్చులు నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యార్లగడ్డ శివ నాగమల్లేశ్వర రావు (శివ) కాగిత శ్రీరామమూర్తి కే. ఏసుపాదం కె. వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వినాయక చవితి పందిళ్లను జిల్లా ఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర-పెడన : కృష్ణా జిల్లా ఎస్పీ. ఆర్ గంగాధరరావు గురువారం పట్టణంలో 5, 6,9 వార్డులలో వినాయక చవితి పందిళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పందిళ్ల నిర్వహణ కమిటీలకు పలు సూచనలు చేశారు. నిమజ్జన ఊరేగింపులను ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. పందిళ్ల వద్ద కమిటీలు కాపలాగా ఉండాలని అన్నారు. నిమజ్జన ఊరేగింపులలో డీజేలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించుకోకూడదన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసే కాలువల వద్దకు చిన్న పిల్లలను అనుమతించవద్దన్నారు. రాత్రి సమయాలలో నిమజ్జనాలు జరప వద్దని అన్నారు. నిమజ్జన ఊరేగింపులలో విద్వేషాలు, వివాదాలకు తావిచ్చే పాటలను ప్రదర్శించకూడదన్నారు. కేవలం భక్తి పూర్వకమైన పాటలు మాత్రమే ప్రదర్శించాలన్నారు.పందిళ్ల వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే అందుకు నిర్వహణ కమిటీలదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఎస్పీ వెంట బందరు డీఎస్పీ చప్పిడి రాజా, సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై గంట్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఘనంగా చవితి వేడుకలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని గ్రామాల్లో నుంచి వీధుల్లో వాడల్లో గణనాధుల వివిధ రూపాలను నిర్వాహకులు కొలువుతీర్చారు. బుధవారం విద్యుత్ దీపాలతో పచ్చడి తోరణాలతో మండపాలన అలంకరించారు. విద్యార్థులు గణనాథుని పూజిస్తే విద్యాధికులు అవుతారని, బయాలజీ బోటనీ రెండు సబ్జెక్టులు వినాయక చవితి పండుగలో కనబడతాయని తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు మరియు యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రూరల్ మండలం, కుందావారి కండ్రిక కాపురస్తులు అయిన పెల్లిబోయిన శ్రీనివాసరావు గారి కుమారుడు పెల్లిబోయిన పవన్‌కుమార్ గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, వారి తాలూకూ ఈ దిగువ తెలిపిన షెడ్యూలాస్థిని ప్రదమములో పిన్నిబోయిన వెంకయ్య గారి కుమారుడు సాంబయ్య గారికి పూర్వార్జిత ఆస్థియై వారు సర్వసంపూర్ణస్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచూ ఉన్నట్టి స్థితిలో సదరు సాంబయ్య గారు వారి ఏకైక కుమారుడైన పిన్నిబోయిన శ్రీనివాసరావుకు ది.08.11.2016వ తేదిన నున్న సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడినట్టి రిజిష్టర్డు దఖలు దస్తావేజు నెం.3558/2016 రు ద్వారా దఖలు చేసియున్నారని సదరు శ్రీనివాస్ గారు పైన తెలిపిన దస్తావేజు వారి వద్ద పోయిందని తెలుసుకొని అందు నిమిత్తం నున్న పోలీస్ శాఖ వారి నుండి సర్టిఫికెట్‌ను కూడా పొంది ఉన్నారని తెలిపియున్నారు. దరిమిలా పిన్నిబోయిన శ్రీనావాసరావు గారు దిగువ షెడ్యూలాస్థిని వారి జ్యేష్ఠ కుమారుడైన పిన్నిబోయిన పవన్‌కుమార్ గారికి ది.25.06.2025వ తేదిన నున్న సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడినట్టి రిజిష్టర్డు దఖలు దస్తావేజు నెం.3669/2025 రుద్వారా దఖలు చేసియున్నారని సదరు ఆస్థికిపిన్నిబోయిన పవన్ కుమార్ గారే సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవిస్తూ ఉన్నారని తెలిపియున్నారు. మరియూ దిగువ షెడ్యూలిస్థిపై ఋణము పొందగోరు నిమిత్తము నాక్లయింటు బ్యాంకులను సంప్రదించుట జరుగుచున్నది. కనుక ఈ దిగువ షెడ్యూల్ ఆస్థిపై ఎవరికైన ఎట్టిక్లైయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్నయెడల ఈ దిగువ అడ్రసుకు ప్రకటన తేది నుండి 7 రోజులలోపు వ్రాత పూర్వకంగా తెలియజేయవలెను. దరిమిలా వచ్చు అభ్యంతరములు నా క్లయింట్ యొక్క విక్రయలావాదేవిలను బైండు చేయజాలవనిన్నీ మరియు ఈ ఆస్థిని నిష్కేచిగా భావింతురని ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

షెడ్యూలు : యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ జిల్లా రిజిష్ట్రార్ వారి పరిధిలో చేరిన నున్న సబ్‌రిజిష్ట్రారు యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరియాలో చేరిన కుందావారి కండ్రిక గ్రామ కంఠం ఆర్.యస్.నెం.12రు దాఖలా, అసిస్మెంటు నెం.1073072934రు, డోరు నెం.78-6-17రు దాఖలా చ.గ.170.67లు స్థిరాస్థి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు : దేవిరెడ్డి అంజిరెడ్డి గారి ఆస్థి అ.37.3లు, దక్షిణం : దేవిరెడ్డి మంగారెడ్డి గారి ఆస్థి కొంతకళ్యాణమండపం తాలూకూఆస్థి కొంత అ.41.3లు, పడమర : కళ్యాణమండపం తాలూకూ ఆస్థి అ.37.0లు, ఉత్తరం : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు హద్దు అ.41.6లు - యీ హద్దుల మధ్య చ.గ.170.67లు ఖాళీ నివేశన స్థలము అందలి యావత్తూ యాజేమెంట్ హక్కులతో సహా...

ఇట్లు
సి.యస్.యస్.ఆర్.వేణుగోపాల్,
అడ్వకేట్
26-20-15, 2వ ఫ్లోర్,
స్వామి వీధి, విజయవాడ-3.
సెల్ నెం. 9848234515

తేది.28.08.2025
విజయవాడ

రైతులకు ఉచిత పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి16వవర్ధంతి సందర్భంగా సెప్టెంబరు రెండవ తారీఖు పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో పాడి రైతులకు ఉచితంగా పౌష్టిక ఆహారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగ్రామస్తుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యారా సాయి ప్రశాంత్ (విజయవాడ) గురువారం పేర్కొన్నారు. శివాలయం రోడ్డులో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

CHANGE OF SURNAME

I, KOMMINENI NAVYA (Old Name) W/o. KOMMINENI VENKATESH R/o: D.No. 59A-8/10-8, Maruthi Colony, Nagar, Vijayawada, NTR Dist-520007, Andhra Pradesh. I Changed My Name to MEENAVALLI NAVYA (New Name) Hence forth I will be known as **MEENAVALLI NAVYA**

మాన్‌సూన్ టీం అప్రమత్తంగా ఉండాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మాన్‌సూన్ టీం అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిష నర్ బుధవారం బెంజిసర్కిల్, నిర్మల కాన్వెంట్ రోడ్, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, మొగల్ రాజపురం, లయోలా కాలేజీ రోడ్, సీతారామ పురం, ఎంజీ రోడ్ ప్రాంతాల్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్య ంలో వర్షం నీరు నిలువ ఉండకుండా మాన్‌సూన్ టీం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొండ ప్రాంతంలో ప్రమాదకరమైన నివాసాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అధికారులు కొండ ప్రాంతాల్లోని ప్రజలకు మైక ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలన్నారు. పునరావాస కేంద్రాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచా లని అధికారులను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ, వెలగలేరు వద్ద ఉన్న ఎమినిటీ సెక్రటరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి మట్టాన్ని తెలుసుకోవాలని ఆదేశించారు.

రైళ్ళల్లో చోరీలకు పాల్పడిన నిందుతుడు అరెస్ట్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్లో ప్రయాణికుల విలువైన వస్తువులను చోరీలు చేస్తున్న ఒక పాత నేరస్తుడిని పట్టుకుని అతని నుండి దాదాపు 10 లక్షలకు పైగా విలువ గల బంగారు వస్తువులు, ల్యాప్‌టాప్‌లు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని రైల్వే డీఎస్పీ జి.రతన్ రాజు తెలిపారు.గురువారం విజయవాడ రైల్వే స్టేషన్‌లోని జీఆర్‌పీ పోలీస్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుడు, స్వాధీనం చేస్తున్న వస్తువులను ప్రదర్శించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాటాడుతూ గుంటూరు నగరంలోని సంగడిగుంటకు చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్(28) మార్బుల్ పని చేస్తు ఉంటాడు వచ్చిన సంపాదన సరిపోవక పోవటంతో అడ్డదారులు తొక్కాడు.అయితే అందరిలా కాకుండా హుందగా రైళ్ళల్లో ఎసి,స్లీపర్ కోచ్‌లలో ప్రయాణికుడి మాదిరిగా ప్రయాణిస్తు తోటి ప్రయాణికులు అదమరిచి ఉన్న సమయంలో వారి విలువైన వస్తువులను చోరి చేసి దర్జాగా వెళ్ళిపోతాడ న్నారు. అందులో బాగంగా ఈనెల 16న గుజరాత్‌కు చెందిన తొరియావాలా కుజమా రైలు నెం. 20626 లో ఎక్స్‌ప్రెస్‌లో ఎ-1 ఎసీ కోచ్‌లో చెన్నై వెళ్ళతుండగా విజయవాడ నుండి బయలుదేతుండగా బంగారు వస్తువులు ఉన్న బ్యాగ్ చోరికి గురైందని గుర్తించి రైల్ మదద్ ద్వారా పిర్యాదు చేశాడు.దాంతో తాము ఈనెల 24న కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.జి.ఆర్.పి సిఐ జెవి. రమణ అధ్వర్యంలో సిసిటివి ఫుటేజి అధారంగా మాజీ నేరస్థుడు చోరీ చేసినట్లు గుర్తించామన్నారు. బుధవారం తనిఖీల్లో భాగంగా జిఆర్‌పి,ఆర్‌పిఎఫ్ సిబ్బంది తనిఖీలు చేస్తుండగా జైహింద్ థియేటర్ వద్ద అబ్దుల్ రెహమాన్ అనుమానస్పదంగా ఉండటం చూపి అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ఈ ఏడాది రైళ్ళల్లో 3 కేసుల్లో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడన్నారు.నిందుతుడి నుండి 8 లక్షల విలువు ఉన్న బంగారు వస్తువులు, రెండు ల్యాప్‌ట్యాప్‌లు,2 సెల్‌ఫోన్‌లు కలపి రూ 10,61,318 విలువ ఉంటుందన్నారు. ఈ కేసులో తమ క్రైం సిబ్బంది ఎంతో చాకచక్యంగా పని చేస్తు పలు కేసులను చేధిస్తున్నారని అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని వారికి రివార్డులు ఇవ్వాలని తమ ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తున్నామన్నారు.నిందుతుడిని పట్టుకొవటంతో ఆర్‌పిఎఫ్ సిఐ ఫతే అలీ బెగ్, ఎస్ఐ మకట్లాల్ నాయక్,సిబ్బంది ఉన్నారని డీఎస్పీ తెలిపారు.

సుగాలి ప్రీతి హత్యపై సీబీఐ విచారణ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నా కుతురుని అతి కిరాయతంగా అత్యాచారం చేసి హత్య చేశారు. 8 సంవత్సరాలుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్నాను.న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి తరువాత గాలికి వొదిలేశారు అని సుగాలి ప్రీతి తల్లి పార్వతి అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో అమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, పవన్ కళ్యాణ్ మొదటి సంతకం సుగాలి ప్రీతి ఫైల్‌పై అన్నారు.14 నెలలు ఐయినా ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. గిరిజనులు అంటే ఓటుకు మాత్రమే పనికొస్తారా వారికి అన్యాయం జరిగిన ప్పుడు న్యాయం చేయటానికి ముందురారా అని ప్రశ్నించారు. లోకేష్ రెడ్ బుక్‌లో సుగాలి ప్రీతి హంతకుల పేర్లు ఉన్నాయా అని అడిగారు. పవన్‌కళ్యాణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుర్తున్న పేరు అధికారం వచ్చాక ఎందుకు గుర్తు రావడం లేదని సూటిగా ప్రశ్నించారు.ఎనిమిది సంవత్సరా లుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్నాను. న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయినా తరువాత ఈ కేసును గాలికి వదిలేశారన్నారు. మొదటి సంతకం సుగాలి ప్రీతి ఫైల్పైనే అని అన్నారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు అయినా ఒక్క మాట కూడా మాట్లాడలేదు.అసెంబ్లీ సమావేశాల్లో నా కూతురు కేసుపై చర్చించాలి. కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి సీబీఐ విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. హోంశాఖ మంత్రి అనితకు శ్రీకాంత్ పెరోల్‌పై ఉన్న దృష్టి నా కూతురు విషయంలో లేదు అలాగే ఎమ్మెల్సీ అనంత విషయంలో ఉన్న ఆత్రుత నా కూతురు విషయంలో లేదు. గవర్నర్ అపాయింట్మెంట్ తీసుకొని నాకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తాను. సుగాలి ప్రీతికి జరిగిన అన్యాయంపై డిజిటల్ క్యాంపైయిన్ చేస్తాం.అవసరమైతే జనసేన రాష్ట్ర కార్యాలయం వద్ద నిరాహార దీక్షకి కూడా పూనుకుంటాం అని హెచ్చరించారు.మహిళ నేత జ్యోతి మాట్లాడుతూ పవన్‌ని ఓదార్చమని అడిగామా అన్నారు.ఎన్నికల కోసం డ్రామా అడరా పిల్లకు న్యాయం చేయాలని ర్యాలీ చేస్తే అనుమతి లేదు. పిల్లలకు రక్షణ లేదు.మహిళలపై జరుగుతున్న హత్యాచారాలు అరికడుతామని హామీ ప్రభుత్వం ఇవ్వలేకపోతుంది..దళిత, గిరిజన కుటుంబాలకు రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో సుగాలి ప్రతి అంశాన్ని బాగా ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చాక వదిలివేశారు. ప్రీతికి న్యాయం చేసే వరకు అండగా ఉంటామన్నారు.

వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - చల్లపల్లి : వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో ఘనంగా జరుగుతున్నాయి. చల్లపల్లి ప్రధాన సెంటర్లోని శ్రీలక్ష్మీగణపతి స్వామి దేవాలయం వద్ద ఉత్సవపందిరిలో ప్రముకులు అడపా రాంబాబు, గురవయ్య దంపతులు పీటలపై కూర్చుని పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వేమూరి శ్రీనివాసరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మీపురంలోని శ్రీమహావిద్యాగణపతి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఆలయాలు, చలువ పందిళ్లలో గణపతి ఉత్సవలు వైభవంగా జరుగుతున్నారు.

వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తం

- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదు
- క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సూచనలను పాటించాలి
- అందుబాటులో 9154970454 కంట్రోల్ రూం
- కృష్ణానది, బుడమేరు, మున్నేరులో ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- కలెక్టర్ జి. లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలో వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) నుంచి జిల్లాలో వర్షాలు, వరదల పరిస్థితిని సమీక్షించారు. రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా నిరంతరం ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, వరద స్పందన బృందాలు క్రియాశీలంగా ఉన్నాయన్నారు. కృష్ణా వరద నీటికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 95 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామన్నారు. ఎగువన కురిసిన వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంకకు చెందిన కుటుంబాలు సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వెలగలేరు రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక బృందాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి ఈ వాగుల్లో ప్రవాహాలు సాధారణంగానే ఉన్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విజయవాడ నగరంలో వర్షాలు కురిసే సమయంలో డ్రెయిన్ల నుండి వర్షపు నీటిని బయటకు పంపడానికి.. నీటిపారుదల శాఖతో సమన్వయ ంతో ఏలూరు, రైవస్ ప్రధాన కాలువల నీటి మట్టాన్ని తగ్గించడం జరుగుతోందని వివరించారు. కొండ ప్రాంతాల ప్రజలను నగరపాలక సంస్థ సిబ్బంది సహాయంతో అప్రమత్తం చేశామని తెలిపారు. వర్షాలు పడే సమయంలో కొండ చరియలు విరిగి పడే ప్రమాదమున్నందున.. పునరావాస కేంద్రాలకు రావాలని, దాదాపు 32 పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ముందు జాగ్రత్తగా తీసుకుంటున్న చర్యల్లో ప్రజలు.. అధికారులు, సిబ్బందికి సహకరించాలని, హెచ్చరికలను తేలిగ్గా తీసుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

- 91549 70454తో కమాండ్ కంట్రోల్ కేంద్రం: వర్షాలు వరదల నేపథ్యంలో 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని ఇందులో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత వర్షపాతం నమోదైంది? వాగుల్లో ప్రవాహ పరిస్థితి ఎలా ఉంది? ఇలా వివిధ అంశాలను నిరంతరం సేకరిస్తున్నట్లు తెలిపారు. రియల్ టైమ్ సమాచారం అందుబాటులో ఉన్నందున ప్రజలు సమాచారం కోసమైనా, సహాయానికైనా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేయొచ్చని సూచించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, వదంతులను నమ్మవద్దని కలెక్టర్ కోరారు.

సుస్వరాలు పల్లవించిన ధూళిపాల వీణావాదనం

విశాలాంధ్ర-విజయవాడ: శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి పదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం దుర్గాపురంలోని సమితి కార్యాలయంలో సుప్రసిద్ధ వైణిక విద్వాంసుడు ధూళిపాల శ్రీనివాస్ వీణావాద్యం సునాదంతో సుస్వరాలను పల్లవింప చేస్తూ ఆద్యంతం ప్రతిభాన్వితంగా ఆయన అపార అనుభవాన్ని చాటుకుంది. సంస్థ కార్యదర్శి సివి రావు పర్యవేక్షణలో వైస్‌చైర్మన్ చిట్టా రామలక్ష్మి నిర్వహణ చేసారు. వైణికులు శ్రీనివాస్ తన వాద్యాన్ని గౌళ రాగంలో శ్రీ మహాగణపతి రవతు మామ్ కృతితో ప్రారంభించి వరుసగా బహుదారిలో బ్రోవభారమా, రంజనిలో దుర్మార్గ చరాధముల, శంకరాభరణంలో స్వరరాగ సుధారస (ప్రధానాంశం), బిబరే రామరసం, బృందావని రాగంలో మంగళంపల్లి థిల్లానాలను రాగంలో, నెరవులో, స్వర కల్పనలో తనదైన బాణీని కనబరుస్తూ ప్రతిభాన్వితంగా వాయించి సంగీత శ్రోతలపై సుస్వరాల జల్లును వర్షింప చేస్తూ సమ్మోహన పరిచారు. వీరికి అంతే దీటుగా వయోలిన్ తో హెచ్.ఎన్ భాస్కర్, మృదంగంతో పోరుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్, ఘటంతో ఎస్ కార్తీక్ ల సహకారం వారి ప్రజ్ఞను చాటుకుంటూ వీణావాద్యానికి నిండుదనాన్ని చేకూర్చింది. ముఖ్యఅతిథిగా సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ తదితరులు విచ్చేసి విద్వాంసులను అభినందిస్తూ సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు.

అధునాతన హార్డ్‌వాటర్ ప్రొటెక్షన్ సోలారియం బ్లేజ్‌ను ప్రవేశపెట్టిన క్రాంప్టన్

విశాలాంధ్ర-విజయవాడ: ఎలక్ట్రికల్స్‌లో భారతదేశ విశ్వసనీయత గల క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్‌ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, అద్భుతమైన బంగారు లోహపు ఫినిషింగ్, హార్డ్ వాటర్ సవాళ్లను ఎదుర్కోవడానికి బలమైనయాంటీ-స్కేల్ టెక్నాలజీని కలిగిఉన్న సరికొత్త సోలారియం బ్లేజ్‌ను ఆవిష్కరించింది. సొగసైన, కాంపాక్ట్ ఫామ్యాక్టర్, సమకాలీన ఇంటీరియర్‌లలో సులభంగా సరిపోయే ప్రీమియం సౌందర్యంతో, ఈ ఉత్పత్తి ఆకట్టుకోవడానికి రూపొందించబడింది, ఓర్పుకునేలా నిర్మించబడింది-ఆధునిక భారతీయ కుటుంబాల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి సౌందర్య చక్కదనం, ఇంజనీరింగ్ బలాన్ని కలిపిస్తుంది.

ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో చోరీ

-వరుసగా బయట పడుతున్న సెక్యూరిటీ వైఫల్యాలు

- ఇప్పటివరకు అసలు చోరీ జరిగిన విషయాన్ని ధృవీకరించని అధికారులు

విశాలాంధ్ర బ్యూరో- మచిలీపట్నం : స్థానిక మెడికల్ కళాశాల ఆసుపత్రిలో రాత్రి చోరీ జరిగినట్లు సమాచారం అందింది. ఆసుపత్రి లోని పీపీఈ యూనిట్ వెనుక గ్రిల్ ఓపెన్ చేసి ఆక్సిజన్ సిలెండర్ మీటర్ గేజ్ మరియు పైపులు ఎత్తుకెళ్లిపోయినట్లు ప్రాథమికంగా తెలుస్తుంది. ఈ యూనిట్‌లో ఇంకా ఏమేమి వస్తువులు, సామగ్రి పోయిందో తెలియడం లేదు. రాత్రి వేలల్లో ఆసుపత్రి వెనుక భాగంలో సెక్యూరిటీ గస్తీ పూర్తిగా నిలిపివేశారు. చీకటి పడితే వెనుక భాగం నిర్మానుష్యం కావడం, సెక్యూరిటీ నిఘా లేకపోవడం వలన ఈ చోరీలు జరుగుతున్నాయని తెలుస్తుంది. ఈ ఘటనపై ఇప్పటికైనా అధికారులు నోరు విప్పుతారా లేక యథావిధిగా పోతే పోయిందిలే అని సర్దుకు పోతారా అనేది తెలియాల్సి ఉంది.

నేత్రదానం ప్రతి ఒక్కరి బాధ్యత

డాక్టర్ వెలగా జోషి

విశాలాంధ్ర-విజయవాడ : దేశంలోని నల్లగుడ్డు అంధత్వం ఉన్నవారికి చూపును ప్రసాదించి వారికి నూతన జీవితాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ తోడ్పడాలి" అని ఎన్టీఆర్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, డా॥బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డా॥ వెలగా జోషి పేర్కొన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలోని నేత్రదాన ప్రచార పక్షోత్సవాల సందర్భంగా నాస్తికకేంద్రం ఏ.సి. కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటైన నేత్రదాన అవగాహన ప్రదర్శనశాలను ఆయన బుధవారం ఉదయం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేత్రదానంతో చూపు పొందేవాళ్ళు మన దేశంలో 35 లక్షల మంది ఉన్నారన్నారు. వీరి చీకటి జీవితాలు కేవలం నేత్రదానంతో కాంతివంతంగా మారతాయన్నారు. కాని సమాజంలో రకరకాల మూఢనమ్మకాలు, అపోహలు, నిర్లిప్తత కారణంగా నేత్రదానం చేసేవారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటున్నారన్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషి చేస్తే నల్లగుడ్డు అంధత్వం నివారణ చాలా సులువు అన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ద్వారా దాదాపు 900మందికి చూపును ప్రసాదించిన డా॥ఎసమరంగారిని, తక్కిన యాజమాన్యాన్ని ఆయన కొనియాడారు. తొలుత స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనశాలను తిలకించిన అనంతరం డా?వెలగా జోషి తన కళ్ళను దానం చేస్తున్నట్లుగా నేత్రదాన ప్రతిజ్ఞా పత్రాన్ని నింపి ఇచ్చారు. ఈ నేత్రదాన అవగాహన ప్రదర్శనశాల నాస్తికకేంద్రం ఏసి కాన్ఫరెన్స్ హాలులో సెప్టెంబరు 8వరకు విద్యార్థులు, ప్రజల సందర్శనార్థం ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటుందని, ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవలసిందిగా స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా?సమరం కోరారు. రేపటి నుండి అంటే విద్యార్థులకు నేత్రదానంపై వ్యాసరచన, చిత్రలేఖనం, స్లోగన్, పాటల పోటీలు, క్విజ్ నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. వివరాలకు 9704020303ను సంప్రదించమని కోరారు. ఈ నేత్రదాన అవగాహన ప్రదర్శనశాల ప్రారంభ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కార్యదర్శి శ్రీమతి రశ్మి, ఐ బ్యాంక్ మేనేజర్ డి. రవి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -వీరులపాడు : వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం గురువారం మండలంలోని వి.అన్నవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సమితి సీనియకులు గూడపాటి కృష్ణారావు జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం ఎస్ పి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లేందుకు వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి రూ. 200పెన్షన్ నుంచి రూ. 6వేలు వరకు పెంచే విధంగా కృషి చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. తద్వారా నేడు వికలాంగులు ధైర్యంగా గుండె మీద చేయి వేసుకొని ఆత్మగౌరవంతో జీవిస్తున్నారన్నారు. అంతేకాకుండా వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించాలనే సంకల్పంతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని, పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు మనమందరం ఐక్యంగా ఉండి మందకృష్ణ మాదిగ పోరాటానికి చేయూతనివ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు గ్రామ అధ్యక్షులు గుంజి శ్రీను,మంద విజయ్ కుమార్, కందుల శాంతయ్య,వేల్పుల సీమోను, దళిత నాయకులు బేతు రాంబాబు, బీసీ సంఘం నాయకులు, నాగులవంచ ఏడుకొండలు, బత్తుల వెంకటేశ్వర్లు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ఫ్లెక్సీలకు ఏర్పాటుకు అధికారుల అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : బందరు సబ్ డివిజన్ ప్రజలకు బందరు డీఎస్పీ సీహెచ్ రాజు విజ్ఞప్తి చేసేది ప్రజలందరూ వారివారి మతాలకు సంబంధిం చిన ప్రతి పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. వారి పండుగల సందర్భంగా ఎవ రైనా పబ్లిక్ స్థలాల్లో రోడ్లపై ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా పోలీస్, మున్సిపల్ వారి అనుమతి పొందాలని తెలిపారు. పండుగ సందర్భంగా పబ్లిక్ స్థలాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగులు పండగైన తర్వాత తప్పనిసరిగా తీసివేయాలి కానీ కొంతమంది పోలీస్ మున్సి పల్ వారి ఆదేశాలను అనుసరించి సహకారం అంది స్తుంటే కొంతమంది తిరస్కరణ ధోరణిలో ప్రవర్తిస్తు న్నార న్నారు. అందరూ తప్పనిసరిగా పోలీస్, మున్సిపల్ వారికి సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో ప్రతి పండుగను నిర్వహించుకు నేలా తోడ్పాటు అందిస్తారని బందరు డీఎస్పీ సీహెచ్ రాజు ఆశిస్తున్నామన్నారు.

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన రావెళ్ల కృష్ణ

- 24వ వర్ధంతి సభలో వక్తల నివాళులు
- సేవాసమితి ద్వారా దుస్తులు పంపిణీ, నగదు సహాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలి చిన నాయకుడు రావెళ్ల కృష్ణ అని పలువురు వక్తలు కొని యాడారు. చల్లపల్లి మండల టీడీపీ నేత రావెళ్ల కృష్ణ 24వ వర్ధంతిని రావెళ్ల కృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. మంగళాపురం గ్రామంలోని కృష్ణ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ర్యాలీగా మేకావారిపాలెంలోని ఆర్కె కన్వెన్షన్కు చేరుకున్నారు. కన్వెన్షన్ హాలులో రావెళ్ల కృష్ణ సంస్మరణ సభను నిర్వహించారు. టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస రావు, జిల్లా మాజీ గ్రంథాలయ సం స్థ చైర్మన్ గొర్రెపాటి గోపీ చంద్, యువనేత మండలి వెంకట్రామ్మ మాట్లాడుతూ, మరణించి 24 సంవత్సరాలైనా రావెళ్ల కృష్ణ పేదప్రజల హృదయాల్లో సజీ వంగా నిలిచి ఉన్నారని తెలిపారు. మంగళాపురం గ్రామ అభి వృద్ధికి, పేదప్రజల కోసం రావెళ్ల కృష్ణ చేసిన కృషిని సభలో వక్తలు గుర్తుచేశారు. రావెళ్లకృష్ణ ఆశయాలను కొనసాగిస్తూ కుమా రులు రావెళ్ల ఉదయ్కుమార్, ప్రవీణ్కుమార్లు పార్టీకి వెన్నుదన్నుగా నిలవటమే కాకుండా పేదలకు సాయమందించటం స్ఫూర్తిదాయ కమన్నారు. సేవాసమితి ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను వెంకట్రామ్ అభినందించారు. తొలుత నేతలు రావెళ్ల కృష్ణ సిలికాన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

చల్లపల్లి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు 30 మందికి దుస్తులను పంపిణీ చేశారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థినీ విద్యార్థులకు, టీడీపీ కార్యకర్తకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.10 వేలు మొ త్తంగా రూ.38 వేల ఆర్థికసహాయం చేశారు. ఏఎంసీ, డీసీ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లను అతిథుల చేతులమీదుగా సన్మానిం చారు. సేవాసమితి కార్యదర్శి రావెళ్ల విజయ్కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రావెళ్ల కృష్ణ సతీమణి రావెళ్ల సుజాత, డీసీ చైర్మన్లు నిడమానూరి దిలీప్కుమార్, అయినపూడి భానుప్రకాష్, మాజీ చైర్మన్ నూకల లక్ష్మయ్య, చంద్ర వెంకటేశ్వరరావు, మోర్ల శివ, వాసిరెడ్డి రాకేష్లతోపాటు చల్లపల్లి మండలంలోని టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలపై పోరుబాట

- బషీర్‌బాగ్ ఉద్యమమే స్ఫూర్తి
- ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు బిగింపుపై ప్రభుత్వాన్ని నిలదిద్దాం...
- విద్యుత్ అమరవీరుల శ్రద్ధాంజలిలో వామపక్ష పార్టీల నాయకుల పిలుపు...

విశాలాంధ్ర - విజయవాడ : బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానా లకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని వామపక్ష పార్టీ నేతలు పిలుపునిచ్చారు. 2000లో విద్యుత్ ఉద్యమ పోరులో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తూటాలకు బషీర్‌బాగ్‌లో బలైన ముగ్గురు అమరవీరులకు సీపీఐ, సీపీఎం, ఇతర వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో గురువారం లెనిన్ సెంటర్ వద్ద శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో కె రామకృష్ణ, పార్టీ కంట్రోల్ కమిషన్ చైర్మన్ జల్లి విల్సన్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, విశాలాంధ్ర విజ్ఞానసమితి డీజీఎం మనోహర్‌నాయుడు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తదితర వామపక్షపార్టీ నాయకులు అమవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు, విద్యుత్ భూతం కళారూపాలు వీక్షకులను ఆలోచింప చేశాయి. విద్యుత్ సంస్కరణల పేరుతో మరో దోపిడికి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీ నేతలు విద్యుత్ అదనపు ఛార్జీలు పేరుతో ప్రజలపై వేల కోట్లు భారాన్ని మోపడాన్ని తప్పు పట్టారు. అనంతరం దోనేపూడి శంకర్, జీ కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్టుమీటర్లను పగలుగొట్టండని పెద్ద ఎత్తున ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. అదానీతో చేసుకున్న స్మార్టుమీటర్ల ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని లేదంటే అన్ని పక్షాలను కలుపుకుని తీవ్రస్థాయిలో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులతో పాటు, సీపీఐ నగర సమితి నగర నాయకులు, ప్రజానాట్య మండలి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మరువలేని నాయకుడు సురవరం

విశాలాంధ్ర-మచిలీపట్నం : సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అలుపెరగని పోరాట యోధుడని ఆ పార్టీ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే గగన్ అధ్యక్షతన సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ గురువారం జరిగింది. తొలుత సుధాకర్ రెడ్డి చిత్రపటానికి మోదుమూడి రామారావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా రెండు పర్యాయాలు పని చేశారని, అలాగే నల్గొండ నుంచి ఎంపీగా కూడా గెలిచారన్నారు. సుధాకర్ రెడ్డి బందర్‌తో అవినావాభావ సంబంధాలు ఉన్నాయని అందులో ముఖ్యంగా పల్లె తుమ్మలపాలెం బంజరు భూముల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఆయన హయాంలో హాస్పిటల్‌కి కమిటీ సభ్యులుగా ఉండి హాస్పిటల్స్ అభివృద్ధికి ఆయన తోడ్పాటుని అందించారని ఆయన అన్నారు. అలాగే బందరులో జరిగిన యువజన సంఘం సమా వేశాలలో ఆయన పాల్గొని పెడన, కప్పలదొడ్డి మరి కొన్ని గ్రామాల్లో పర్యటించారని ఆయన తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయని ఆయన లేని లోటు పూడ్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. సిపిఐ నాయకురాలు దేవభక్తుని నిర్మల మాట్లాడుతూ, పార్టీ నిర్మాణం కోసం సుధాకర్ రెడ్డి చేసిన కృషి మరువలేమని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ప్రభుత్వాల నుంచి ఉచితంగా ఏమొస్తుందని ఆశిస్తున్నారేగానీ, ధరల గురించి, కరెంటు ఛార్జీల గురించి బయటకు వచ్చి పోరాటాలు చేయట్లేదని అటువంటి సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ నే ముందుండి పోరాటాలు చేసి ప్రజలకు మేలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పామర్రు నియోజకవర్గ సిపిఐ నాయకులు తాతినేని శేషగిరిరావు మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి పార్టీ కోసం చేసిన సేవలు మరువలేమని, ముఖ్యంగా యువత ముందుకు రావాలని ఆయన ఆరాటపడే వారని, మనందరం ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కట్టా హేమసుందర రావు మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప మహనీయుడని, ఆయన నాయక త్వంలో యువజన సంఘం నాయకు డుగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కోదాటి నారాయణ, సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఒడుగు చైతన్య కుమార్, ఏఐటీయూసీ నాయకులు యర్రం శెట్టి ఈశ్వరరావు, తాడిపర్తి రామకృష్ణ, ఒడుగు రత్న కుమారి, తూము సత్యనారాయణ, తురక లక్ష్మయ్య పాల్గొన్నారు.

కట్టలేరును పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర-వీరులపాడు: మండలం లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని మండల తహసీ ల్దార్ రవికుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంధ్య, రెవెన్యూ సిబ్బందితో కలిసి మండలంలో వివిధ ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఇటీవల రాష్ట్రం లోనూ, తెలంగాణలోనూ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాం తాల నుండి వరద నీరు ఎక్కువగా వస్తుండటంతో మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో దొడ్డ దేవరపాడు కట్టలేరు, పల్లంపల్లి వద్ద మునేరు,గూడెం మాధారం వద్ద ఏనుగగడ్డ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ కారణంతో మున్నేరు, కట్టలేరు కాజ్ వే ల నుండి రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, ఈ విషయాన్ని గమనించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రవికుమార్ తెలిపారు.

వినాయక చవితి సందర్భంగా పెరిగిన 46 శాతం ప్రయాణాలు

విజయవాడ: ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ బస్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ రెడ్ బస్ ప్రతీ ఈ వినాయక చవితికి ప్రజల ప్రయాణాలు 46 శాతం పెరిగాయని ప్రకటించింది. విజయవాడ, తిరుపతి మరియు విశాఖపట్నం ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణాలు కొనసాగాయి. మరోవైపు హైదరాబాద్ మరియు బెంగళూరు నగరాలు ఎక్కువమంది ఎంచుకున్న డెస్టినేషన్ గా మారాయని రెడ్ బస్ ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. గత ఏడాది వినాయక చవితికి, ఈ 2025లో వచ్చిన వినాయక చవితిని కాలాన్ని పోల్చి చూస్తే, రెడ్‌బస్ ప్లాట్‌ఫామ్‌లోని ఈ డేటా వెల్లడైందన్నారు.

అంతేకాకుండా ఏపీ నుంచి పండుగ ప్రయాణంలో ఎక్కువగా యువత ప్రయాణించారని, మొత్తం డిమాండ్‌లో 21 నుండి 35 సంవత్సరాల వయస్సు గలవారు 55 శాతం ఉన్నారన్నారు. ఇందులో పురుషులు 65 శాతం ఉండగా, మహిళలు 35 శాతం గా ఉన్నారన్నారు.

ఏపీ నుంచి ప్రయాణికులు అన్నిరకాల బస్సుల్ని ఎక్కేందుకు ఆసక్తి చూపించినట్లు రిపోర్ట్ వెల్లడించిందన్నారు. ఏసి బస్సుల్ని 61 శాతం మంది, నాన్ ఏసీ బస్సుల్ని 39 శాతం మంది ఎంచుకున్నారన్నారు. బస్సు రకాల్లో, స్లీపర్ బస్సుల్ని 57 శాతం మంది ప్రయాణికులు, మరియు సీటర్ బస్సుల్ని 43 శాతం మంది ప్రయాణికులు ఎంచుకున్నారన్నారు. పండుగ సమయంలో ప్రయాణికులు ఎక్కువ దూరానికి స్లీపర్ బస్సులు, తక్కువ దూరానికి సీటర్ బస్సుల్ని ఎంచుకుంటున్నారని సందర్భంగా మనకు అర్థం అవుతుందన్నారు. మరోవైపు ప్రైవేట్ ఆపరేటర్లు 79 శాతం మంది ప్రయాణీకులను తీసుకువెళుతుండగా, ఆర్టీసీ బస్సులు 21 శాతం వాటాను కలిగి ఉన్నాయని, ఇది పండుగ ప్రయాణంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ నెట్ వర్క్ ల ప్రాముఖ్యతను చాటిచెప్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎక్కువగా విజయవాడ-హైదరాబాద్, తిరుపతి-బెంగళూరు, తిరుపతి-హైదరాబాద్, విశాఖపట్నం-హైదరాబాద్, నెల్లూరు-బెంగళూరు ప్రాంతాలకు ఈ వినాయక చవితి పండుగ రోజులలో ప్రయాణాలు ఎక్కువ జరిగాయని చెప్పారు.

దేశవ్యాప్తంగా సరఫరా చైన్ కార్యకలాపాలను మరింతగా విస్తరించిన ఫ్లిప్‌కార్ట్

విజయవాడ : భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, ఈరోజు దాని ప్రధాన పండుగ కార్యక్రమం ది బిగ్ బిలియన్ డేస్‌కు ముందు భారతదేశ వ్యాప్తంగా సరఫరా చైన్ మౌలిక సదుపాయాల యొక్క ప్రధాన విస్తరణ కార్యక్రమంను గురించి వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ (వారణాసి, ఆగ్రా, ఘజియాబాద్), బీహార్ (పాట్నా), హర్యానా (మనేసర్), మరియు త్రిపుర (అగర్తల) వంటి కీలక రాష్ట్రాల్లో కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు (ఎఫ్ సి లు) , తుది మైలు హబ్‌లను జోడించడంతో, ఫ్లిప్‌కార్ట్ తమ ప్రాంతీయ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తున్నట్లు ఫ్లిప్కార్ట్ సరఫరా చైన్ విభాగ హెడ్ హేమంత్ బద్రి తెలిపారు. వేగవంతమైన పండుగ డెలివరీలను అనుమతిస్తుంది మరియు వేలాది ఉద్యోగాలను సృష్టిస్తోంది, అదే సమయంలో భారతదేశంలో త్వరిత వాణిజ్యం యొక్క వేగవంతమైన వృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ సంవత్సరం విస్తరణ 35 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, దేశవ్యాప్తంగా 21,000 కి పైగా పిన్‌కోడ్‌లను కవర్ చేస్తుంది. పెద్ద, మధ్య తరహా %d% కిరాణాలతో సహా అందరికీ సౌకర్యాలు ఫ్లిప్కార్ట్ అందజేస్తుందన్నారు.

విజయవాడ ప్రీమియర్ లీగ్ టీ-20 మ్యాచ్‌ల నిర్వహణ తేదీల్లో మార్పు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ ద్వారా నిర్వహించే విజయవాడ ప్రీమియర్ లీగ్ కు క్రికెట్ ప్లేయర్ ఎంపిక కోసం క్వాలిఫైయర్ టోర్నమెంట్ సెప్టెంబర్ 3వ తేదీ ప్రారంభం కానుందన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఆగస్ట్ 30గా, క్వాలిఫైయర్ టోర్నమెంట్ సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. అయితే క్రికెట్ ప్లేయర్స్ అభ్యర్థన మేరకు రిజిస్ట్రేషన్ గడువు పొడిగించటం జరిగిందన్నారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ టోర్నమెంట్ లో ఆడాలనుకునే క్రికెట్ క్రీడాకారులు వారి టీమ్ వివరాలను సెప్టెంబర్ 1 తేదీ లోపు అందించాలి. కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ నందు టీమ్ పేర్లు ఇతర వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. 17 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల మధ్య వున్న వారు మాత్రమే ఈ టోర్నమెంట్ లో పాల్గొనటానికి అర్హతగా నిర్ణయించారన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రికెట్ ప్లేయర్స్ ఆధార్ కార్డ్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించాలన్నారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలానికి చెందిన వారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.

నగరాభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి : మేయర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: నగర సమగ్రాభివృద్ధికి స్థానిక శాసన సభ్యులు, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సాధారణ సమావేశం నగర మేయర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎజెండాలోని 61 ప్రశ్నలు, 71 ప్రియాంబుల్స్ మొత్తంగా 131 అంశాల పై సమగ్ర చర్చ జరిపి ఎజెండాని ఆమోదించారు. సమావేశం నందు వీధి కుక్కల నియంత్రణ, స్ట్రీట్ వెండింగ్ జోన్స్, అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలోపు చేయని కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవడం, విలీన గ్రామాలలో త్రాగు నీటి సరఫరా, ఆర్.డి.పి ల పై చర్చించారు. ముఖ్యంగా నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశమందిరానికి స్వాతంత్ర్య సమర యోధులు, మొట్టమొదటి గుంటూరు మునిసిపల్ చైర్మన్ నడింపల్లి వెంకట లక్ష్మి నరసింహారావు పేరు పెట్టుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమావేశ మినిట్స్‌ని ప్రత్యేకంగా నమోదు చేయాలని, సమావేశ అనంతరం మినిట్స్‌ని సభ్యులకు అందించాలన్నారు. ప్రతి సభ్యునికి సమగ్ర సమాధానం, సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నగరంలో జరిగే ప్రతి అధికారిక అభివృద్ధి పని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు స్థానిక కార్పొరేటర్‌తో పాటు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని డివిజన్లలో స్థానిక సమస్యల పరిష్కారానికి డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి, స్థానిక సమస్యలను కార్పొరేటర్లు గ్రూప్ లో పోస్ట్ చేయవచ్చని, అధికారులు సంబంధిత సమస్యల పరిష్కార చర్యలను కూడా గ్రూప్ లోనే తెలియ చేయవచ్చునన్నారు. సమావేశం నందు ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ కోసం బాదం తినండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రతిరోజూ బాదం తినడం ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో సహాయపడగలదని రెండు కొత్త సమగ్ర పరిశోధన పత్రాలు ప్రదర్శిస్తున్నాయి. బాదం పప్పులు సంభావ్య ప్రీబయోటిక్స్‌గా పనిచేస్తాయి. ఇది ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించే, ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్‌కు మద్దతు ఇచ్చే ఒక ఆహార వనరు. బాదం తినడం బ్యూటిరేట్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది గట్, గుండె ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే ఒక షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్. గట్, గుండెను కలిపే ఒక మార్గమైన గట్ హార్ట్ యాక్సిస్‌లో బాదం ముఖ్య పాత్ర పోషించవచ్చు. ఈ అధ్యయనాలపై న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్, షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ.. "తృణధాన్యాలు, గట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, వ్యాధిని నివారించడానికి, ఆరోగ్య కాలాన్ని పొడిగించడానికి కూరగాయలు, పండ్లు, నట్స్ వంటి సరైన ఆహారాలు తినడం చాలా ముఖ్యం. ప్రయోజనకరమైన బ్యాక్టీరియా స్థాయిలను పెంచడం ద్వారా గట్ మైక్రోబయోమ్‌ను మెరుగుపరచడానికి బాదం ఒక ప్రీబయోటిక్‌గా పనిచేయగలదని తాజా అధ్యయనం చూపించడం సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు.

శామ్‌సంగ్ గెలాక్సీ సాధికారతతో ఏఐ డిజిటల్ నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, ముంబైలో గెలాక్సీ సాధికారత కార్యక్రమాన్ని ప్రారంభించింది. కమ్యూనిటీ ఆధారిత ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు ఆధునిక డిజిటల్ సాధనాలు, బోధన పద్ధతుల్లో నైపుణ్యం పొందేలా చేసి, తరగతి గదులను మార్చడమే దీని లక్ష్యం. న్యూఢిల్లీలో విజయవంతంగా అమలైన తరువాత, ఇప్పటికే 250కి పైగా పాఠశాలలకు చేరుకొని, 2,700 మందికి పైగా ఉపాధ్యాయులను ధృవీకరించిన గెలాక్సీ సాధికారత కార్యక్రమం ఇప్పుడు ముంబై వరకు విస్తరించింది. భారతదేశ ఆర్థిక, విద్యా కేంద్రంలో ప్రారంభమైన ఈ విస్తరణ,

సీఆర్ఐ పంప్స్‌కు రూ. 320 కోట్ల సోలార్ పంపింగ్ సిస్టమ్స్ ఆర్డర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పునరుత్పాదక ఇంధన జల పరిష్కారాల్లో అగ్రగామి అయిన సీఆర్ఐ పంప్స్ విభాగం సీఆర్ఐ సోలార్ మాగెల్ త్యాలా సౌర్ కృషి పంప్ పథకం కింద రూ. 320 కోట్ల విలువైన 3 హెచ్పీ, 5 హెచ్పీ, 7.5 హెచ్పీ సామర్థ్యాలతో కూడిన 10,714 ఆఫ్-గ్రిడ్ డీసీ సోలార్ ఫోటోవోల్టాయిక్ వాటర్ పంపింగ్ సిస్టమ్స్ డిజైన్, సరఫరా, ఇన్‌స్టాలేషన్, కమిషనింగ్ కోసం మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నుంచి లెటర్ ఆఫ్ ఎంప్యానెల్‌మెంట్ పొందింది. కీలక మైలురాయి చేరుకున్న సందర్భంగా సీఆర్ఐ గ్రూప్ చైర్మన్ జి. సౌందరరాజన్ మాట్లాడుతూ, ఎంఎస్ఈడీసీఎల్ నుంచి ఎంప్యానెల్‌మెంట్ అనేది కేవలం ఒక వ్యాపార విజయం మాత్రమే కాదు.. ఇది భారతీయ రైతులకు శుభ్రమైన, విశ్వసనీయమైన, సుస్థిర జల పరిష్కారాలు అందించే సాధికారతలో ఒక కీలక అడుగు అని పేర్కొన్నారు.

శామ్‌సంగ్ కార్యాలయాల్లో కిడ్స్ డే సందడి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, శామ్‌సంగ్ కిడ్స్ డే ఎట్ శామ్‌సంగ్-2025'ను నిర్వహించింది. ఉద్యోగులు, వారి పిల్లలు, జీవిత భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ ప్రత్యేక వేడుక, శామ్‌సంగ్ కుటుంబంలో భాగమైనందుకు వారు గర్వంగా ఫీలయ్యేలా చేసింది. గురుగ్రామ్‌లోని శామ్‌సంగ్ కార్పొరేట్ కార్యాలయంలో ఈ రోజంతా నిర్వహించబడిన కార్యక్రమం, కుటుంబాలకు చిరస్థాయిగా నిలిచే జ్ఞాపకాలను అందించడమే కాక, తదుపరి తరాన్ని కలలు కనడానికి, ఆవిష్కరించడానికి, సాంకేతికతను అన్వేషించడానికి స్ఫూర్తినిచ్చేలా రూపుదిద్దుకుంది. ఈ ఏడాది వేడుక శామ్‌సంగ్ కుటుంబ బంధాలను బలోపేతం చేయడమే కాక, తదుపరి తరాన్ని సృష్టికర్తలు, ఆలోచనాపరులు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడానికి చేస్తున్న నిరంతర కృషికి ప్రతిబింబంగా నిలిచిందని శామ్‌సంగ్ ఇండియా పీపుల్ టీమ్ హెడ్ రిషబ్ నాగ్‌పాల్ పేర్కొన్నారు.

ఏపీ క్రీడాకారులకు ప్రభుత్వం తీపికబురు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 4.9కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసి ఏపీలోని క్రీడాకారులకు తీపికబురు చెప్పిందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా రూ.4కోట్ల 9లక్షల 2వేలు బకాయిలను విడుదల చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. దీనివల్ల ఏపీలో 43మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ది చేకూరిందని, తద్వారా వారు క్రీడల్లో మరింత రాణించేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయని వివరించారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాప్రోత్సాహకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్లిప్‌కార్ట్ ఎస్బిఐ కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ విడుదల

విజయవాడ: భారతదేశంలో అతిపెద్ద ప్యూర్ ప్లే క్రెడిట్ కార్డ్ జారీదారు అయిన ఎస్బిఐ కార్డ్, భారతదేశపు స్వదేశీ ఈ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ సంయుక్తంగా 'ఫ్లిప్‌కార్ట్ ఎస్బిఐ క్రెడిట్ కార్డ్'ను విడుదల చేసినట్లు ప్రకటించాయి. ఈ ప్రత్యేకమైన కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) చైర్మన్ చల్లా శ్రీనివాసులు సెట్టి, ఎస్బిఐ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశ్విని కుమార్ తివారీ సమక్షంలో విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎస్బిఐ కార్డ్ డైరెక్టర్ సలీలా పాండే, ఫ్లిప్‌కార్ట్ ఆఫీసర్ కళ్యాణ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ ఎస్బిఐ కార్డ్, ప్రత్యేకంగా తీర్చిదిద్దిన క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలతో జాగ్రత్తగా రూపొందించబడిందన్నారు. వివేకవంతు లైన కస్టమర్లు తమ కొనుగోళ్లలో ఎక్కువ భాగంపై బహుమతితో కూడిన షాపింగ్ అనుభవాన్ని దీని ద్వారా పొందగలరని, ఈ ఆవిష్కరణ ఎస్బిఐ కార్డ్ మరియు ఫ్లిప్‌కార్ట్ కొనుగోలుదారులకు ఎక్కువ విలువ, సౌలభ్యం , అధికారిక క్రెడిట్ యాక్సెస్‌ను అందించడంలో వారి మొత్తం షాపింగ్ ప్రయాణాన్ని మెరుగుపరిచేందుకు కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందన్నారు. ఎస్బిఐ కార్డ్ వెబ్‌సైట్ ఎస్బిఐ కార్డ్ డాట్ కామ్ ని సందర్శించడం ద్వారా వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్ యాప్ మరియు ఎస్బిఐ కార్డ్ స్ప్రింట్ ద్వారా డిజిటల్‌గా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని చెప్పారు. ఫ్లిప్‌కార్ట్ ఎస్బిఐ కార్డ్‌తో, వినియోగదారులు మింత్రాలో చేసే ఖర్చులపై 7.5 శాతం క్యాష్‌బ్యాక్ మరియు ఫ్లిప్‌కార్ట్ , షాప్సీ మరియు క్లియర్ ట్రిప్ లో చేసే ఖర్చులపై 5 శాతం క్యాష్‌బ్యాక్ పొందవచ్చునని, మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, కిరాణా, ఫ్యాషన్, ఫర్నిచర్, ఉపకరణాలు, గృహోపకరణాలు, ప్రయాణ బుకింగ్‌లు మరియు మరెన్నింటితో సహా ఫ్లిప్‌కార్ట్ అంతటా విస్తృత శ్రేణి ఉత్పత్తులు మరియు సేవలలో కొనుగోళ్లు చేయడానికి వినియోగదారులు రివార్డింగ్ విలువ ప్రతిపాదనను ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు. అంతేకాకుండా, జొమాటో, ఉబెర్ , నెట్ మెడ్స్ మరియు పివిఆర్ వంటి ఎంపిక చేసిన బ్రాండ్‌లపై 4 శాతం క్యాష్‌బ్యాక్ మరియు అర్హత ఉన్న అన్ని ఇతర ఖర్చులపై 1 శాతం అపరిమిత క్యాష్‌బ్యాక్ పొందవచ్చు అన్నారు.